TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 66 | బుధవారం 23-10-2024 | పేజీలు : 5 | వెల :4/-




# తెలంగాణలో కరెంట్ చార్జీల షాక్..!

- తెలంగాణలో కరెర్ చార్జీల పెంపు
- అనివార్యమేనా.. షాక్ తప్పదా..?
- ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఫైర్

**హైదరాబాద్ :** తెలంగాణలో విద్యుత్ వినియోగదారులకి షాక్ తప్పదా? త్వరలో కరెంట్ చార్జీల పెంపు అనివార్యమేనా? ఈఆర్సీ ఎదుట హాజరైన బీఆర్ఎస్ నేతలు.. చార్జీల పెంపు ప్రతిపాదనల్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే డిస్కంల ప్రతిపాదనలపై ప్రభుత్వం ఏం చేయబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తెలంగాణలో 1200కోట్ల మేర విద్యుత్ చార్జీల పెంపునకు ప్రభుత్వ అనుమతి కోరుతూ డిస్కంలు ప్రతిపాదనలు పంపాయి. హైటెన్షన్ కేటగిరీ విద్యుత్ చార్జీల పెంపు.. లోటెన్షన్ చార్జీల పెంపు పేరుతో డిస్కంలు ప్రతిపాదించాయి. హెచ్‌టీ కేటగిరీకి చార్జీల పెంపుతో 700కోట్లు.. ఫిక్స్‌డ్ చార్జీల పెంపుతో 100కోట్లు కలిపి 800కోట్ల భారం పడనుంది. మరో 400కోట్లను ఎల్టీ వినియోగదారుల నుంచి ఫిక్స్‌డ్ చార్జీల పెంపుతో రాబట్టుకుంటామని డిస్కంలు ప్రతిపాదనలో పేర్కొన్నాయి.

కరెంట్ చార్జీల పెంపు ప్రతిపాదనలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజలపై కోట్ల రూపాయల భారం మోపాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు ఆ పార్టీ నేతలు. కరెంట్ చార్జీల పెంపు ప్రతిపాదనను తిరస్కరించాలని కోరుతూ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను కోరారు. అలాగే తమ వాదనల్ని వినిపించారు. ఒకేసారి ప్రజలపై ఇంత భారం మోపడం దారుణమన్నారు కేటీఆర్. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగం వరకు అన్నీ సంక్షోభంలో కూరుకుపోయాయని ఆరోపించారు. పారిశ్రామిక రంగానికి చెందిన అన్ని కేటగిరీలకు ఒకే రేటు నిర్ణయించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఫిక్స్‌డ్ ఛార్జీల పేరుతో గృహ వినియోగదారులపై భారం మోపే ప్రయత్నం సరికాదన్నారు కేటీఆర్. ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపేలా రాష్ట్ర విద్యుత్ సంస్థలు దాఖలు చేసిన 9 వేర్వేరు పిటిషన్లపై ఈఆర్సీ బహిరంగ విచారణ చేపట్టింది. మండలి చైర్మన్ శ్రీరంగారావు, సభ్యులు ఎండీ మనోహర్ రాజు, కృష్ణయ్యల ఐదేళ్ల పదవీకాలం ఈనెల 29తో ముగియనుంది. ఈలోపే ఈఆర్సీ కీలక నిర్ణయాలు తీసుకుంటుందనే టాక్ వినిపిస్తోంది. అయితే డిస్కంల ప్రతిపాదనలకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. నవంబర్ 1 నుంచి చార్జీల పెంపు అమల్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.లాంటి వినియోగదారులు 26 లక్షల మంది ఉన్నారు. ఈ పెంపుతో రూ. 400 కోట్లను డిస్కంలు రాబట్టుకోనున్నాయి. హెచ్‌టీలో 11కేవీ, 33కేవీ, 132 కేవీ కెపాసిటీ కనెక్షన్లకు వేర్వేరు చార్జీలుండేవి. 33 కేవీకి యూనిట్‌కు రూ. 7.15, 11 కేవీకి యూనిట్‌కు రూ. 7.65, 132 కేవీ ఆపైన యూనిట్‌కు

మిగతా 2లో

# డ్రోన్ అంటే వార్ కాదు.. డెవలప్‌మెంట్: చంద్రబాబు

- వ్యవసాయం, ఆరోగ్యం, మౌలిక రంగాల్లో ఇవే కీలకం
- ఆంధ్రప్రదేశ్‌ని డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- దేశాభివృద్ధి, మానవ మనుగడలో కొత్త సాంకేతికత
- శాంతి భద్రతల విషయంలో డ్రోన్ల వినియోగం పెరిగింది
- విజయవాడ వరదల సమయంలోనూ వినియోగించాం
- మనుషులు వెళ్లలేని ప్రాంతాలకు డ్రోన్లతో సాయం చేశాం
- డ్రోన్ల తయారీ రంగానికి ప్రత్యేక చర్యలు..
- ఓర్వకల్లులో మూడొందల ఎకరాలను కేటాయిస్తాం
- డ్రోన్ సమ్మిట్‌లో స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు
- మంగళగిరిలో ఘనంగా కార్యక్రమం.. ఆకట్టుకున్న భారీ ప్రదర్శన..
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 5500 డ్రోన్లు

2




# ఆ గ్యాంగ్‌స్టర్‌ని లేపేయండి! 1,11,11,111 రివార్డు ఇస్తాం

- బిష్ణోయ్‌ని ఎన్‌కౌంటర్ చేయాలి
- పోలీసులకు ఆఫర్ ఇచ్చిన కర్ణిసేన చీఫ్
- భారీ రివార్డ్ ప్రకటించిన రాజ్ షెకావత్
- వారి కుటుంబానికి అండగా ఉంటామని వెల్లడి
- వీడియో రిలీజ్ చేసిన కర్ణిసేన జాతీయ అధ్యక్షుడు
- సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన కామెంట్స్




**ముంబయి :** గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ని చంపేసిన వారికి కోటి రూపాయల రివార్డు ఇస్తామని కర్ణిసేన ప్రకటించింది. క్షత్రియ కర్ణిసేన జాతీయ అధ్యక్షుడు రాజ్ షెకావత్ మాట్లాడిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్‌ని ఎన్‌కౌంటర్ చేసినందుకు కోటి రూపాయలకు పైగా రివార్డు అందిస్తామని తెలిపాడు. ఎన్‌కౌంటర్ చేసిన పోలీసులకు 1,11,11,111 రివార్డు ఇస్తామని చెప్పారు. సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడి హత్య లారెన్స్ బిష్ణోయ్ ద్వారా జరిగిందని ఆ వీడియోలో తెలిపారు. అలాగే మనకు, దేశప్రజలకు భయం లేని భారతదేశం కావాలి, భయంకరమైనది కాదని వెల్లడించారు. గోగమేడి హత్యకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన గోల్డీ బ్రార్ బాధ్యత వహించాడు. గోగమేడిని రెండు మూడు సార్లు హెచ్చరించినా వినలేదని అన్నారు. అందుకే కాల్చానని తెలిపాడు. ఇకపోతే, క్షత్రియ కర్ణిసేన జాతీయ అధ్యక్షుడు రాజ్ షెకావత్ ఓ వీడియోను విడుదల చేసి ఎన్‌కౌంటర్‌కు రివార్డు ప్రకటించారు. ఈ వీడియోలో లారెన్స్ బిష్ణోయ్‌ని ఎన్‌కౌంటర్ చేసిన పోలీసు సిబ్బందికి 1,11,11,111 (కోటి పదకొండు లక్షల పదకొండు వేల పదకొండు వందల పదకొండు) ఇస్తానని రాజ్ షెకావత్ పేర్కొన్నాడు. మన క్షత్రియ కర్ణి అమూల్యమైన రత్నం, వారసత్వ అమరవీరుడు సుఖ్‌దేవ్ సింగ్ గోగమేడిని

మిగతా 2లో

# అన్ని రంగాలను ఆగం చేశారు.. కాంగ్రెస్ పై కెటిఆర్ ఫైర్

### - హంతకుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడని వెల్లడి



**హైదరాబాద్ :** కాంగ్రెస్ విధానాలపై మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా ఫైరయ్యారు. మీ అనాలోచిత విధానాలతో ఆర్థికాభివృద్ధికి బ్రేకులు వేశారని మండిపడ్డారు. 10 నెలల పాలనలోనే అన్ని రంగాలను ఆగం చేశారని దుయ్యబట్టారు. కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ కుదేలైందని, ఆర్థిక వ్యవస్థపై మీరెన్ని అధ్యయనాలు చేసిన ప్రయోజనం లేదని విమర్శించారు."నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత దాడులు చేసేవారిపై పోరాటం చేస్తాం. మంత్రి కొండా సురేఖపై రూ. వంద కోట్లకు పరువునష్టం దావా వేశా. ఇలాంటి చౌకబారు ఆరోపణలకు అడ్డూ అదుపు ఉండటం లేదు. సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నం. ఇకనుంచి అలాంటి ఆరోపణలు చేయకుండా లక్ష్మణరేఖ గీయాలి. చౌకబారు విమర్శలు చేసేవారికి ఈ వ్యాజ్యం గుణపాఠం కావాలి. కోర్టులో నిజం గెలుస్తుందనే నమ్మకం ఉంది. వ్యక్తిగత వివాదాల కంటే ప్రజాసమస్యలకే నేను ప్రాధాన్యం ఇస్తా. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పదేళ్లు బుల్లెట్ వేగంతో పరుగులు తీసింది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల ఆర్థిక వ్యవస్థ కుదేలైంది" అని ఎక్స్ లో కెటిఆర్ పేర్కొన్నారు.

# ఇలాంటి వాళ్లు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గుచేటు: హోంమంత్రి అనిత

- ఇటీవల అత్యాకోడళ్లపై అత్యాచారం
- బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో ఇంటర్ విద్యార్థిని బలి
- కూటమి ప్రభుత్వ పెద్దలను లక్ష్యంగా చేసుకున్న వైసీపీ నేతలు
- రేపు బద్వేలులో ఇంటర్ విద్యార్థిని కుటుంబీకులకు జగన్ పరామర్శ
- వైసీపీ విమర్శలకు నేడు ఘాటుగా బదులిచ్చిన హోంమంత్రి అనిత



**మంగళగిరి:** అత్తాకోడళ్లపై అత్యాచారం, బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో ఇంటర్ విద్యార్థిని హత్యకు గురికావడం వంటి అంశాల్లో వైసీపీ నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శిస్తుండడం తెలిసిందే. సీఎం చంద్రబాబును,

మిగతా 2లో

# ఇక వాట్సప్ ద్వారా సర్టిఫికెట్స్ - మెటాతో ఒప్పందం: నారా లోకేష్

- యువగళంలో సర్టిఫికెట్ల కోసం ప్రజల కష్టాలు తెలుసుకున్న లోకేశ్
- వాట్సాప్ ద్వారా జారీ చేసే ఏర్పాటు చేస్తానని లోకేశ్ హామీ
- అధికారంలోకి రాగానే మాట నిలుపుకునే ప్రయత్నం
- నేడు వాట్సాప్ మాతృసంస్థ మెటాతో కీలక ఒప్పందం



**అమరావతి:** కుల ధృవీకరణ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే. కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఇప్పటికీ ఎడతెగని క్యూలలో నిరీక్షణ తప్పదు. నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత ఏకరువు పెట్టారు. వాట్సాప్ లో ఒక టెక్ట్స్ మెసేజ్ చేస్తే ఇంటికి, మనిషికి అవసరమైన సమస్త వస్తువులు వస్తున్నప్పుడు, సేవలు

మిగతా 2లో

# కేటీఆర్ ఓ జోకర్

### - మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్ :** విద్యుత్ ఛార్జీల అంశంపై ఈఆర్సీ వద్దకు కేటీఆర్ వెళ్ళడం ఒక పెద్ద జోక్ అని, ఆయన ఒక జోకర్ అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వాఖ్యానించారు. హైదరాబాద్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికలలో ఒక్క సీటు రాకున్నా,అసెంబ్లీలో ఓడించినా కేటీఆర్‌కు బుద్ధి రాలేదన్నారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటును పేదవాళ్ళకు తమ ప్రభుత్వం ఇస్తోన్నదని

మిగతా 2లో

## సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలపై స్పందించిన టీపీసీసీ చీఫ్




- అనుచరుడు హత్యకు గురికావడంతో ఆవేదనతో మాట్లాడారన్న మహేశ్ కుమార్ గౌడ్
- జీవన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడినట్లు టీపీసీసీ చీఫ్ వెల్లడి
- హంతకుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడని వెల్లడి

2లో

## హైడ్రా ఉద్దేశం వేరే ఉందని నేను చెప్పిన మాటలు ప్రజలు నమ్ముతున్నారు: ఈటల రాజేందర్



2లో

# తెలంగాణలో కరెంట్ చార్జీల షాక్..!

రూ. 6.62 చొప్పున వసూలు చేస్తున్నారు. ఇకపై అన్ని క్యాటగిరీల వారికి యూనిట్‌కు రూ. 7.65 చొప్పున వసూలు చేసేందుకు అనుమతించాలని డిస్కంలు కోరాయి. దీంతో ఆయా వినియోగదారులపై రూ. 800 కోట్ల భారం పడనుంది. ఈఆర్సీ చైర్మన్, సభ్యుల కాలపరిమితి ఈ నెల 29తో ముగియనుంది. ఈనేపథ్యంలో డిస్కం ప్రతిపాదనలకు ఈఆర్సీ అనుమతినివ్వడం లాంఛనంగానే కనిపిస్తున్నది. ఇదే జరిగితే నవంబర్ ఒకటి నుంచి పెంచిన చార్జీలు అమల్లోకి వస్తాయి. విద్యుత్తు సంస్థలు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) బహిరంగ విచారణలు చేపట్టింది. సోమవారం జెన్‌కో ఫిక్స్‌డ్ ఛార్జీలు, ట్రూప్ అప్ చార్జీలపై టీజీఈఆర్సీ బహిరంగ విచారణ జరిపింది. ఇంధన సర్దుబాటు చార్జీల కింద రూ. 963.18 కోట్లకు అనుమతించాలని జెన్‌కో కోరింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ట్రూ అప్ చార్జీలు, 2024-25 నుంచి 2028-29 కాలానికి (ఐదో నియంత్రణ కాలానికి) మల్టీ ఇయర్ టారిఫ్‌పై విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) సోమవారం బహిరంగ విచారణ జరిపింది. టీజీజెన్‌కో సమర్పించిన పిటిషన్‌పై తొలుత జెన్‌కో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయగా, ఆ తర్వాత పలు ఎఫ్‌టీసీసీఐ, తెలంగాణ స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్, స్టీల్ రంగ నిపుణులు తమతమ అభ్యంతరాలు వ్యక్తంచేశారు. ట్రాన్స్‌కో దాఖలు చేసిన రూ. 16, 346 కోట్ల ఏఆర్ఆర్ పిటిషన్‌పై ఈఆర్సీ మంగళవారం విచారణ జరపనుంది. 23న టీజీఎస్పీడీసీఎల్ పిటిషన్‌పై హైదరాబాద్‌లో, 24న టీజీఎన్పీడీసీఎల్ పిటిషన్‌పై నిజామాబాద్‌లో, 25న సెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై సిరిసిల్లలో ఈఆర్సీ బహిరంగ విచారణలు జరపనుంది.కొత్త విద్యుత్తు ప్లాంట్లు 65 శాతమే పనిచేస్తే ఎలా అని ఎనర్జీ కన్సల్టెంట్ రణదీప్ ప్రశ్నించారు. ఇవి 85 శాతం పనిచేయాల్సి ఉండగా, కొన్ని 65 శాతమే పనిచేస్తున్నాయని, దీంతో నష్టాలొస్తున్నాయని పేర్కొన్నారు. తక్షణ విద్యుత్తు అవసరాలు తీర్చేందుకు బయట అధిక ధరలకు విద్యుత్తును కొనుగోలు చేయడం, స్వల్పకాలిక ఒప్పందాలు చేసుకోవాల్సి వస్తున్నదని తెలిపారు. పరిశ్రమలే డిస్కంలకు వెన్నెముకలాంటివని, కానీ డిస్కంల చర్యలు పరిశ్రమలను నిరుత్సాహపరిచేలా ఉన్నాయని విమర్శించారు. పిటిషన్ల దాఖలు తర్వాత అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు తక్కువ సమయం ఇస్తున్నారని, ఇది సరికాదని పేర్కొన్నారు. అధ్యయనం చేసి, అభ్యంతరాలు వ్యక్తం చేసేంత సమయం తమకు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ట్రూ అప్ చార్జీల పెంపునకు విద్యుత్తు సంస్థలు పేర్కొన్న కారణాలు సహేతుకం కాదని సెంటర్ ఫర్ పవర్ స్టడీస్ ప్రతినిధి వేణుగోపాలరావు అభ్యంతరం వ్యక్తంచేశారు. విద్యుత్తు ప్లాంట్ల పీఎల్ఎఫ్ సామర్థ్యం పెరిగితే ఇన్సెంటివ్‌లు ఇస్తున్నట్టేనని, పీఎల్ఎఫ్ పడిపోతే జరిమానాలు ఎందుకు విధించడం లేదని ప్రశ్నించారు. విద్యుత్తు ప్లాంట్లల్లో సామర్థ్యానికంటే తక్కువగా విద్యుత్తును ఉత్పత్తి చేసి, ఓపెన్ మార్కెట్‌లో విద్యుత్తును కొనడంతో ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. తాము 25 ఏండ్లుగా సూచనలిస్తున్నా, వాటిని పరిగణిలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.

# డ్రోన్ అంటే వార్ కాదు.. డెవలప్‌మెంట్ : చంద్రబాబు

**మంగళగిరి:** ఇజ్రాయేల్ సహా అనేక దేశాల మధ్య డ్రోన్లతో యుద్ధం నడుస్తోంది. ఆయా దేశాలు యుద్ధం కోసమే డ్రోన్‌లను ప్రయోగిస్తున్నాయి. కానీ, మనం దేశ అభివృద్ధికి, మానవ మనుగడకు డ్రోన్లను వినియోగిద్దాం.. అమరావతి అంటే ప్రపంచంలోనే డ్రోన్ సిటీగా మారుద్దాం, ప్రతి సమస్యను డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానంతో పసిగడదాం, పరిష్కరిద్దాం.

డ్రోన్ అంటే బాంబులు కురిపించే ఆయుధం కాదు.. వ్యవసాయం, విద్యుత్తు, రోడ్లు, కడకు పంచాయతీల్లో పారిశుద్ధ్య సమస్యనూ డ్రోన్లతో తెలుసుకుని తక్షణమే పరిష్కార మార్గాన్ని అన్వేషిద్దాం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మంగళగిరిలోని సికె కన్వెన్షన్ హాలులో మంగళవారం డ్రోన్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీని డ్రోన్ హబ్ గా మార్చడమే ఈ సదస్సు లక్ష్యం అన్నారు.

**డ్రోన్ ఎకో సిస్టమ్ ఏర్పాటు..**

ఇప్పటికే వ్యవసాయం, శాంతిభద్రతల అంశాల్లో డ్రోన్లు వినియోగిస్తున్నామని, రాష్ట్రంలో డ్రోన్ ఎకో సిస్టమ్‌ను తయారు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని సీఎం చంద్రబాబు వివరించారు. ఎవ్వరయినా ఏపీకి రావాలంటే సరైన సదుపాయాలు లేవన్నారని, దాంతో తాము ఓపెన్ స్కై పాలసీ తీసుకువచ్చినట్టు తెలిపారు. అయిదు వే ల ఎకరాల భూమిని సేకరించి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామన్నారు. ఆ తర్వాత ఒకదాని తర్వాత మరోటి ముందుకు తీసుకు వెళ్లామని, శంషాబాద్ ఎయిర్ పోర్టు కోసం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీతో 32 సార్లు సమావేశం అయ్యామన్నారు. ఇప్పుడు చెపుతన్నా.. హైదారాబాద్ ఇండియాలో చాలా బెస్ట్ సీటీ అని, ఇండియా బ్రాండ్ ను ప్రధాని మోదీ ప్రమోట్ చేశారని, డిజిటల్ కరెన్సీ విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు అత్యధికంగా డిజిటల్ కరెన్సీ వినియోగిస్తున్న దేశం ఇండియా అని తెలిపారు. మంగళగిరిలోని సీకె కన్వెన్షన్ లో 5500 డ్రోన్స్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారు. ఈ సదస్సును విజయవంతం చేయటానికి పది మంది ఐఏఎస్ లకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ సదస్సులో 6000లకు పైగా ప్రతినిధులు పాల్గొన్నారు.

**డేటానే భవిష్యత్తు సంపద...**

భవిష్యత్తులో డేటా ఆస్తిగా మారుతుందని, మీ దగ్గర డేటా ఉంటే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగంతో అద్భుతాలు సృష్టించవచ్చని చంద్రబాబు అన్నారు. డ్రోన్ లకు ప్రోగ్రాం ఇచ్చి సమాచారం సేకరించవచ్చన్నారు. వరదల సమమంలో బాధితులకు ఆహారాన్ని డ్రోన్లతో పంపిణీ చేశామన్నారు. హెలికాప్టర కంటే డ్రోన్ లతోనే ఫలితం దక్కిందన్నారు. లక్షా 50 వేల మందికి డ్రోన్ లతో ఆహారం అందించామన్నారు. సిటీలో ఎంత చెత్త పేరుకుపోయిందో డ్రోన్ లు పంపి తెలుసుకున్నామన్నారు. దీంతో 20 వేల టన్నుల చెత్తను వెంటనే ఎత్తేశామని, రేపు ఇదే డ్రోన్ ఓ గేమ్ చేంజర్ అవుతందని ఆయన పేర్కొన్నారు.

దీన్ని వ్యవసాయం, మౌలిక సదుపాయాలు విషయంలో అద్బుతాలు సాధించొచ్చునని అన్నారు. సీసీ కెమెరా ముఖ్య ప్రాంతాల్లో బిగించగలం, రౌడీషీటర్ల సంచారం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన. మందుబాబుల అల్లర్లు జరగకుండా చూస్తున్నామని, భవిష్యత్తులో తప్పుచేసి వారిని పట్టుకోవడానికి డ్రోన్‌లు వాడుతామని చెప్పారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోందో మీకు చెప్పదల్చుకున్నానని.. డ్రోన్ తయారీ దారులకు ఈ సదస్సు ద్వారా ఓ అవకాశం వస్తుందన్నారు. ఇప్పుడు కొన్ని దేశాలు డ్రోన్ లను యుద్ధాలకోసం వాడుతున్నారని.. తాను మాత్రం డ్రోన్ లతో అభివృద్ధి సాధిస్తానని స్పష్టం చేశారు.

**ఓర్వకల్లులో 300 ఎకరాలు ఇస్తాం..**

డ్రోన్ల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేస్తే కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల భూమిని ఇస్తామని సీఎం డ్రోన్ కంపెనీలకు ఆఫర్ ఇచ్చారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలకు సెంటర్ పాయింట్ అని, ఓర్వకల్లు నుంచి సునాయసంగా, తర్వగా చేరుకోవచ్చన్నారు.

డ్రోన్ కంపెనీలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న బ్లాంక్ చెక్ అన్నారు. ఒకప్పుడు సెల్ ఫోన్‌ను వ్యతిరేకించారని, ఇరవై వేల రూపాయల విలువ చేసే సెల్ ఫోన్ ధర ఇప్పుడు రెండువేలకే పడిపోయిందని, కానీ వ్యాపారం తగ్గలేదన్నారు. డ్రోన్ కంపెనీలు కూడా తమ ఉత్పత్తులను అందరికీ అందుబాటులోకి తీసుకు రావలన్నారు. డ్రోన్ మార్కెటింగ్ కు ఏపీ ప్రభుత్వం మద్దతు ఇస్తుందన్నారు.

**డ్రోన్ దీదీ పథకంలో మహిళలకు ఉపాధి.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు..**

కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, "నేను మంత్రిని అయ్యాక చాలా మంది పీఎంలు ఎయిర్‌పోర్టులు, హెలిపోర్టుల గురించి అడిగారు. ఏపీ సీఎం మాత్రం ఎయిర్ పోర్టులతో పాటు కనెక్టివిటీ, డ్రోన్‌ల ప్రాధాన్యం గురించి మాట్లాడారు" అని తెలిపారు. గత పది సంవత్సరాలుగా సివిల్ ఏవియేషన్‌లో ఎన్నో అద్భుతాలు జరిగాయన్నారు. అంతకుముందు ఇండియాలో 74 ఎయిర్ పోర్టులు ఉంటే.. ఇప్పుడు 157 ఎయిర్‌పోర్టులు ఏర్పాటయ్యాయన్నారు. రానున్న రోజుల్లో వీటిని మరింతగా పెంచుతామని స్పష్టం చేశారు. డ్రోన్‌లో వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానం వచ్చిందన్నారు. ఇలాంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీకి తేవాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తారన్నారు.

ఈ డ్రోన్ సెక్టర్‌లో ఇక్కడి వారు ముందుకు రావాలని.. నిర్మాణాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అందుకే డ్రోన్ రూల్స్ 2021ను చాలా సరళతరం చేశామని వెల్లడించారు. దీనికి అదనంగా డ్రోన్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తున్నామని.. డ్రోన్ ఇండస్ట్రీపై మరింత రీసెర్చి జరగాలనేది తమ అభిమతమన్నారు. 26,500 డ్రోన్‌లు రిజిస్టర్ అయి ఉంటే ప్రధాని దాన్ని లక్షకు చేర్చాలని చెప్పారన్నారు. డ్రోన్ దీదీ ప్రోగ్రాం ద్వారా దేశంలో మహిళలకు ఉపాధి కూడా కలుగుతోందన్నారు. ఏపీ ఇప్పుడు డ్రోన్ పాలసీని రూపొందిస్తోందని.. అందరితో మాట్లాడి దాన్ని రూపొందించడంతో ఇదే బెస్ట్ పాలసీ అవుతుందని స్పష్టం చేశారు.

**ఆకట్టుకున్న భారీ సదస్సు...**

ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ డ్రోన్ సమ్మిట్ 2024 మంగళవారం ఉదయం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్లో ప్రారంభమైంది. డ్రోన్ సాంకేతికత, పరిశోధన, ఉత్పత్తి, శిక్షణ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం రెండురోజుల పాటు డ్రోన్ సమ్మిట్ నిర్వహించనుంది. దేశంలోనే తొలిసారిగా 5,500 డ్రోన్లతో ప్రత్యేక షో నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. సదస్సులో ప్రభుత్వం ముసాయిదా డ్రోన్ పాలసీని వెల్లడించటంతో పాటు అవగాహనా ఒప్పందాలు చేసుకోనుంది.ఈ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నిర్వాహకులు సీఎంకు డ్రోన్లతో స్వాగతం పలికారు. డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబుతోపాటు పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పలువురు రాష్ట్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఈ రోజు బెర్మ్ పార్క్లో డ్రోన్ షో...**

ఈరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు విజయవాడ కృష్ణానది ఒడ్డున బెర్మ్ పార్కు వద్ద సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 5 వేల డ్రోన్లతో దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షోతో పాటు లేజర్ షో తదితర కార్యక్రమాలు ఉంటాయి. ఈ సదస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వక్తలు, ప్రతినిధులు పాల్గొంటారు. వెయ్యి మంది వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, నిపుణులు వస్తారు. డ్రోన్ల తయారీ, వ్యవసాయ లాజిస్టిక్స్, పర్యావరణ పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ, ఆరోగ్యం తదితర రంగాల్లో డ్రోన్ల వినియోగంపై 9 చర్చా సెషన్లు ఉంటాయి. డ్రోన్ల సాంకేతికత వినియోగంపై కీలకమైన నాలుగు ప్రజెంటేషన్లు, ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ఉంటాయి. వేదిక వద్ద దేశవ్యాప్తంగా డ్రోన్ తయారీదారుల ఉత్పత్తులకు సంబంధించిన 40 ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు.

# ఇక వాట్స్ ప్ ద్వారా సర్టిఫికెట్స్ - మెటాతో ఒప్పందం : నారా లోకేష్

అందుతున్నప్పుడు.. ఒక సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పనులు మానుకుని మరీ తిరగాల్సిన పరిస్థితికి చెక్ పెడతామని, ప్రభుత్వంలోకి రాగానే వాట్సాప్ ద్వారా పర్మినెంట్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పిస్తామని నారా లోకేశ్ హామీ ఇచ్చారు.

ఏపీలో పౌర సేవలు మరింత సులభతరం కానున్నాయి. ఈ మేరకు మెటా- ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ఢిల్లీలోని 1 జన్‌పథ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మెటా సంస్థ ప్రతినిధులు రవిగార్గ్, నటాషా, ఆర్టీజీఎస్ సీఈవో దినేశ్ లు లోకేష్ సమక్షంలో నేడు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు..%ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. యువగళం హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎంవోయూ చారిత్రాత్మక మైలురాయిగా అభివర్ణించారు. "విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా చూశా. మొబైల్ ద్వారానే ఆయా సర్టిఫికెట్లు అందిస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చా. ఇచ్చిన హామీ మేరకు వాట్సప్ ద్వారానే వివిధ రకాల సర్టిఫికెట్లు, పౌరసేవలు అందించేలా మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం" అని తెలిపారు.మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వినియోగించుకుని వాట్సప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ తెలిపారు. ప్రజలు తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందన్నారు. డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

కుల ధృవీకరణ సర్టిఫికెట్ కావాలంటే మూడు గవర్నమెంట్ ఆఫీసులు, నలుగురు వరకూ వివిధ హోదాల అధికారులు, సిబ్బంది చుట్టూ ఓ వారం రోజులు తిరగాల్సిందే.

కరెంటు, నల్లా, ఇంటి పన్ను, ఇతరత్రా బిల్లులు చెల్లించాలంటే సంబంధిత కార్యాలయాల్లో ఇప్పటికీ ఎడతెగని క్యూలలో నిరీక్షణ తప్పదు. నాడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ సర్టిఫికెట్ల కష్టాలను యువత ఏకరువు పెట్టారు.

వాట్సాప్ లో ఒక టెక్ట్స్ మెసేజ్ చేస్తే ఇంటికి, మనిషికి అవసరమైన సమస్త వస్తువులు వస్తున్నప్పుడు, సేవలు అందుతున్నప్పుడు.. ఒక సర్టిఫికెట్ కోసం ఆఫీసులు చుట్టూ పనులు మానుకుని మరీ తిరగాల్సిన పరిస్థితికి చెక్ పెడతామని, ప్రభుత్వంలోకి రాగానే... వాట్సాప్ ద్వారా పర్మినెంట్ సర్టిఫికెట్ పొందే అవకాశం కల్పిస్తామని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తోంది. విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారు. ప్రతి ఏటా క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా వాట్సాప్ ద్వారా పొందే పద్ధతి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. అలాగే వివిధ రకాల బిల్లులు వాట్సాప్ ద్వారా చెల్లించేయవచ్చు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్ స్టా ఫ్లాట్ ఫామ్స్ ద్వారా ప్రపంచమంతా విస్తరించిన మెటాతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకోనుంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ప్రజలకు ప్రభుత్వం నుంచి పౌరసేవలు వాట్సాప్ బిజినెస్ ద్వారా అందించేందుకు మెటా అంగీకరించింది. మెటా ఫ్లాట్ ఫాం వాట్సాప్ బిజినెస్ ద్వారా ఇకపై క్యాస్ట్, ఇతరత్రా సర్టిఫికెట్లు వేగంగా, సులభంగా పొందేందుకు వీలవుతుంది. అలాగే నకిలీలు, ట్యాంపరింగ్ అవకాశం లేకుండా పారదర్శకంగా ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల జారీ ఉంటుంది.

మెటా నుంచి కన్సల్టేషన్ టెక్నికల్ సపోర్ట్, ఈ గవర్నెన్స్ అమలు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా మరిన్ని పౌర సేవలు ఏపీ ప్రభుత్వానికి అందించేలా మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ఏపీ అధికారులు, మెటా ప్రతినిధులు ఢిల్లీ లోని 1 జన్ పథ్ లో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూ (ఒప్పందం) చేసుకున్నారు.

**యువగళం హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎంవోయూ ఒక మైలురాయి: మంత్రి నారా లోకేశ్**

మెటాతో ఎంవోయూ ఒక చారిత్రాత్మకమైన మైలురాయి అని మంత్రి లోకేశ్ అభివర్ణించారు. "యువగళం పాదయాత్రలో విద్యార్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు ప్రత్యక్షంగా చూసి... మొబైల్‌లోనే ఆయా సర్టిఫికెట్లు అందిస్తాం అని హామీ ఇచ్చాను. మాట ఇచ్చినట్టే వాట్సాప్ లోనే సర్టిఫికెట్లు, పౌరసేవలు పొందేలా నేడు మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం" అని లోకేశ్ భరోసా ఇచ్చారు.

**ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చాలా సంతోషం: మెటా ఇండియా**

మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వాడుకుని వాట్సాప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ ప్రకటించారు. అందరూ తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సాప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందని, మా డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమసేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆ గ్యాంగ్‌స్టర్‌ని లేపేయండి!

# 1,11,11,111 రివార్డు ఇస్తాం

చంపినా వారిని కారకులైన వారిని ఎన్‌కౌంటర్ చేసిన పోలీసుకు సేన ఈ మొత్తాన్ని అందజేస్తుందని తెలిపారు. అలాగే ఆ ధైర్యవంతుడైన పోలీసు కుటుంబానికి భద్రత, పూర్తి ఏర్పాట్లకు కూడా మేము బాధ్యత వహిస్తామని చెప్పుకొచ్చారు.గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ చాలా కాలంగా గుజరాత్‌లోని సబర్మతి జైలులో ఉన్నాడు. దసరా రోజున ముంబయిలోని బాంద్రాలో బాబా సిద్ధిఖీ హత్యకు గురయ్యాడు. మరుసటి రోజు, ఫేస్‌బుక్ పోస్ట్‌లో లారెన్స్ గ్యాంగ్ హత్యకు బాధ్యత వహించింది. ముంబయి క్రైం బ్రాంచ్‌కు చెందిన 15 బృందాలు ఈ హత్యను విచారిస్తున్నాయి. ఇప్పటి వరకు ఈ కేసులో ఇద్దరు షూటర్లు సహా మొత్తం 10 మందిని అరెస్టు చేశారు. బాబా సిద్ధిఖీ హత్య తర్వాత నటుడు సల్మాన్ ఖాన్ భద్రతను కట్టుదిట్టం చేశారు. ముంబయి పోలీసుల ట్రాఫిక్ వాట్సాప్ గ్రూప్‌లో సల్మాన్ ఖాన్‌కు బెదిరింపులు కూడా వచ్చాయి. వీటన్నింటి మధ్య క్షత్రియ కర్ణి సేన ఇప్పుడు లారెన్స్ బిష్ణోయ్‌పై ఫ్రంట్ ప్రారంభించింది.

# ఇలాంటి వాళ్లు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గుచేటు: హోంమంత్రి అనిత

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను, మంత్రి నారా లోకేశ్ ను, హోంమంత్రి అనితను వైసీపీ నేతలు లక్ష్యంగా చేసుకుని వాగ్బాణాలు విసురుతున్నారు. అంతేకాదు, వైసీపీ అధినేత జగన్ రేపు బద్వేలు వెళ్లి ఇంటర్ విద్యార్థిని కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. దీనిపై ఏపీ హోంమంత్రి అనిత స్పందించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో అనిత మీడియా సమావేశం నిర్వహించారు. నేరస్థులు, నేర చరిత్ర కలిగినవారు అధికార ముసుగులో వ్యవస్థల్ని దుర్వినియాగం చేసిన వారు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. చంద్రబాబు తన విజన్ తో పోలీస్ వ్యవస్థతో సహా వ్యవస్థలన్నిటినీ పునరుద్ధరిస్తుంటే... బాబాయిని చంపించిన వారు, గత ఐదేళ్లలో మహిళలపై జరిగిన వేల నేరాలపై స్పందించని పులివెందుల ఎమ్మెల్యే గారు ఇప్పుడు మాట్లాడుతున్నారన్నారని వ్యంగ్యం ప్రదర్శించారు.

"2014-2019 మధ్య కాలంలో చంద్రబాబు శాంతిభద్రతలు, రక్షణ కోసం టెక్నాలజీని ఉపయోగించేలా పోలీస్ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారు. 2014-2019 మధ్య %జజుచీూ% లో డేటా అప్ లోడ్ చేయడంలో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉంది.

జన సమూహం ఎక్కువగా ఉండే చోట ఫింగర్ ప్రింట్స్ సిస్టం కిట్ తో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులని గుర్తించటం సులువయ్యేది. జగన్ వచ్చాక ఫింగర్ ప్రింట్స్ సిస్టం నిర్వహణ కోసం ఐదేళ్ల కాలానికి రూ.10 కోట్లు ఖర్చు పెట్టకుండా ఆ వ్యవస్థని మూలన పెట్టేశారు. అలాంటి వ్యక్తి ఈ రోజు శాంతి భద్రతల గురించి మాట్లాడటం సిగ్గు చేటు. జగన్ రెడ్డి హయాంలో నడిరోడ్డు మీద హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగేవి.

జగన్ రెడ్డి ఇంటికి కూత వేటు దూరంలో గంజాయి బ్యాచ్ అత్యాచారం చేస్తే ఒక్క మాట మాట్లాడలేదు. జగన్ రెడ్డి పాలనలో నివేదిక ప్రకారం మహిళలు, చిన్నారుల మీద 2,04,418 నేరాలు నమోదయ్యాయి. ఐదేళ్లపాటు జరిగిన నేరాలలో ఒక్క సంఘటనపై మాట్లాడని వ్యక్తి ఇప్పుడు శవ రాజకీయం కోసం ప్రాకులాడడానికి సిగ్గు పడాలన్నారు. 21 రోజుల్లో శిక్ష అంటూ చట్టబద్ధత లేని దిశా చట్టంతో హడావిడి చేసి 2018 లో టీడీపీ ప్రభుత్వం పెట్టిన 'ఫోర్త్ లయన్' యాప్ పేరు మర్చి దిశా యాప్ అని చెప్పి మగవాళ్లతో కూడా డౌన్ లోడ్ చేయించారు. దిశా యాప్ లేకపోవటం వల్లనే నేరాలు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు.

**మరి మీ హయాంలో దిశా యాప్ ఉన్నప్పుడు అన్ని అఘాయిత్యాలు ఎలా జరిగాయి?**

గత ఐదేళ్లుగా పోలీసులని నేరాల అదుపు చేయడం కోసం కాకుండా తెలుగుదేశం, జనసేన నాయకులని వేధించడం కోసం ఉపయోగించారు. జగన్ రెడ్డీ... మీ హయాంలో మీ నియోజకవర్గంలో నాగమ్మ, రమ్య, అనూష, శ్రీ లక్ష్మి ఇంత మందిపై అఘాయిత్యాలు జరిగినప్పుడు ఎందుకు పరామర్శించలేదు? ఇప్పుడు శవ రాజకీయం చేయడం కోసం కూటమి ప్రభుత్వంపై బురద జల్లడానికి పరామర్శలకు వెళుతున్నారా? రమ్య హత్య జరిగినప్పుడు పరామర్శకు వెలుతుంటే లోకేశ్ ను, నన్నూ అడ్డుకుని ఇబ్బందులు పెట్టారు. బెంగళూరులో రెస్ట్ తీసుకుంటూ అప్పుడప్పుడు రాష్ట్రానికి విజిటింగ్ కు వచ్చే జగన్... చంద్రబాబు గురించి, లోకేశ్ గురించి, పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడటం సిగ్గు చేటు!" అంటూ అనిత ధ్వజమెత్తారు.

# కేటీఆర్ ఓ జోకర్

గుర్తు చేశారు.. కేంద్ర మంత్రులు సంజయ్,కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కి ఎంత నిధులు తెచ్చారు'అని కోమటిరెడ్డి ప్రశ్నించారు.

**అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే చోట...** ప్రస్తుతం ఉన్న అసెంబ్లీని 'రూ.49కోట్ల అంచనాతో అఘాఖాన్ ట్రస్ట్ ఆధునికీకరిస్తోందని మంత్రి వెల్లడించారు.. ఈ పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు . నిజాం తరహాలో ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నారన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ,కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్ కు వెళ్లాలంటే వెహికిల్‌లో సీఎం మంత్రులు వెళ్లాల్సి వస్తుందని, రెండూ ఒకే దగ్గర ఉంటే సమయం ఆదా అవుతుందని తెలిపారు.

# సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలపై స్పందించిన టీపీసీసీ చీఫ్

**హైదరాబాద్ :** తన అనుచరుడు హత్యకు గురికావడంతో పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి లోనై పార్టీ గురించి అలా మాట్లాడారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురి కావడంతో జీవన్ రెడ్డి సొంత పార్టీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇక పార్టీలో ఉండలేనని వ్యాఖ్యానించారు. మీడియాతో మాట్లాడుతుండగా మహేశ్ కుమార్ గౌడ్ ఫోన్ చేయగా... ఆ కాల్ ను జీవన్ రెడ్డి మధ్యలోనే కట్ చేశారు.జీవన్ రెడ్డి అసంతృప్తిపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆయన బాధలో ఉండి ఆవేదన వ్యక్తం చేశారన్నారు.

జీవన్ రెడ్డితో తాను ఫోన్లో మాట్లాడానని, ఆ తర్వాత పోలీసులతోనూ మాట్లాడానన్నారు. హత్యకు సంబంధించి సమాచారం తీసుకున్నట్లు తెలిపారు. హంతకుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడని, విచారణ జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగించామన్నారు.

# హైడ్రా ఉద్దేశం వేరే ఉందని నేను చెప్పిన మాటలు ప్రజలు నమ్ముతున్నారు: ఈటల రాజేందర్

- ఫతేనగర్ డివిజన్‌లో ఎంపీ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్
- ఢిల్లీకి వెళ్లినప్పుడు తప్ప ఎప్పుడూ నియోజకవర్గంలోనే ఉంటున్నానన్న ఈటల
- అభివృద్ధి పనులకు కేంద్రం నుంచి నిధులు కోరినట్లు వెల్లడ
- మొదట మూసీ మురికి నీళ్లను శుద్ధి చేయాలని సూచన

**హైదరాబాద్ :** హైడ్రా ఉద్దేశం వేరే ఉందని, తాను చెప్పిన ఈ మాటలను ప్రజలు ఇప్పటికీ నమ్ముతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హైదరాబాద్‌లోని ఫతేనగర్ డివిజన్‌లో ఈరోజు బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ నియోజకవర్గ ప్రజలు తనను గెలిపించి నాలుగు నెలలు దాటిందని, ఈ కాలంలో ఢిల్లీ వెళ్ళినప్పుడు తప్ప ప్రతిరోజు నియోజకవర్గంలోనే ప్రజలకు అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు."ఎంత తిరిగినా ఒడవని (తరగని) నియోజకవర్గం ఇది... ఎంత విన్నా ఒడవని (తరగని) గాథ ఉంది ఇక్కడ" అన్నారు. కలెక్టర్‌ను, హెచ్‌ఎండిఏ కమిషనర్‌ను, వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ ఎండిని... ఇలా అందరినీ వివిధ అభివృద్ధి పనులపై కలిశామని, ఎమ్మెల్యేలతో కలిసి అధికారుల వద్దకు వెళ్లినట్లు తెలిపారు. కేంద్రంలో అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిని కూడా కలిసి స్వచ్ఛ భారత్, స్మార్ట్ సిటీ కింద డబ్బులు కోరినట్లు చెప్పారు.ఎచెరువుల్లోకి మురుగునీరు వెళ్లకుండా... దారి మళ్లించేందుకు గతంలో 'స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని తీసుకు వచ్చారని, ఈ కార్యక్రమానికి కొన్ని నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరినట్లు వెల్లడించారు. మూసీ ప్రక్షాళన విషయం తర్వాత చూసుకోవచ్చు... ముందు మురికి నీళ్లను శుద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రసాయన వ్యర్థాలను శుద్ధి చేస్తేనే మూసీ బాగుపడుతుందని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము వ్యతిరేకం కాదని, కానీ చేస్తున్న పద్ధతికి మాత్రం వ్యతిరేకమే అన్నారు. సమస్యలపై తాము కొట్లాడుతున్నప్పుడు ప్రజల సహకారం ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీపై బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీది చాలా నీచమైన కల్చర్ అని, పార్టీలో ముఖ్యమంత్రులను మార్చాలని భావించినప్పుడు కూడా మతకల్లోలాలు సృష్టించిన పార్టీ అని ఆరోపించారు. 1978లో చెన్నారెడ్డి సీఎంగా ఉన్నప్పుడు హైదరాబాద్ మంటల్లో మాడిపోయి... ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. చెన్నారెడ్డిని గద్దె దింపాలని ఈ మతకల్లోలాలు సృష్టించారన్నారు. 1982, 1983లోనూ ఇలాంటి ఘర్షణలకు కాంగ్రెస్ కారణమైందన్నారు.

**ర్యాలీలోకి దుండగులు ప్రవేశించారు..** ఇటీవల సికింద్రాబాద్‌లో తాము ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించామని, బీజేపీ కార్యకర్తల ముసుగులో కొందరు దుండగులు తమ ర్యాలీలో చేరి రాళ్లు, చెప్పులు విసిరారని మండిపడ్డారు. పారిపోతున్న వారిని పట్టుకొని మరీ పోలీసులు చితకబాదినట్లు వెల్లడించారు.

కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుందన్నారు. తమ పార్టీలో ప్రతీకారం అనేది ఉండదన్నారు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదమని, కానీ మతోన్మాదులను ప్రోత్సహిస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్‌లో ఎన్నో సందర్భాలలో బాంబులు పేలాయని ఆరోపించారు. ఈ పేలుళ్లలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్రమోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం



**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) అక్టోబర్ 22 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ కుత్బుల్లా పూర్ లోని చెరుకుపల్లి కాలనీ సీసీ రోడ్ పూర్తిగా పాడు వటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి ఫండ్స్ మంజూరు చేయించిన నియోజక వర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం చెరుకుపల్లి కాలనీ అసోసియేషన్ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి హనుమంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ మహమ్మద్ జాకీర్, చెరుకుపల్లి కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మీసాల రాములు, జనరల్ సెక్రెటరీ సూర్య బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లేష్, రాందాస్, సంగమ్మ, రాజు, అక్బర్ హుస్సేన్, ఈశ్వర్, సుబ్బారావు, శ్రీనివాస్ గుప్తా, వీరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కాలనీలో సమస్యలను పరిష్కరించాలి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 22 :** నిర్మల్ జిల్లా ముధోల్ కేంద్రమైన ముధోల్ లోని జర్నలిస్ట్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ కు ప్రెస్ కు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అదేవిధంగా ప్రహరీ గోడకు సైతం నిధులు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల వినతిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. తన వంతుగా సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు షఫీఉల్లా ఖాన్, సభ్యులు భూమన్న, శ్రీనివాస్ గౌడ్, ఓమేష్, తజముల్, రాజేశ్వర్, చంద్రమని, అబ్దుల్ ఖాలీక్, మురళి గౌడ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి అందజేత



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 22 :** ముధోల్ మండల కేంద్రంలో సోయా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంగళవారం ముధోల్ గ్రామ రైతులు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కురుస్తున్న వర్షాలకు కళ్లలో పంట తడిసి నష్టపోతున్నామని వాపోయారు. సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే రెండు రోజులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే విధంగా చర్యలు చేపడతామని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముధోల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

### ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) అక్టోబర్ 22 :** సారంగాపూర్: విద్యార్థుల హాజరు శాతం పెంచాలని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి పరుశురాం అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను. సందర్శించారు అనంతరం అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల హాజరు శాతం పెంచుతూ సైన్స్ విద్యార్థులకు ఇప్పటినుండి ఎంసెట్ తరగతులతోపాటు ప్రయోగ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కందుర్ శంకర్, అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కారాలను వేగవంతం చెయ్యండి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలన్నా కలెక్టర్ ఆదేశాలు**

**మంజులాపూర్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన**

**ప్రభుత్వ భూముల సంరక్షణ, చెరువుల, కాలువల హద్దుల గుర్తింపు పట్ల దృష్టి**

**నిర్మల్ ప్రతినిధి(మన వెలుగు) అక్టోబర్ 22 :** కలెక్టర్ అభిలాష అభినవ్ మంజులాపూర్ లో మంగళవారం ఎల్ఆర్ఎస్ ల్యాండ్ రెగ్యులరై జేషన్ దరఖాస్తులు పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించిన ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నారైస్ దరఖాస్తులను వేగవంతంగా దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు ప్రభుత్వ భూములను కాపాడడమే కాకుండా చెరువుల,కుంటలు, కాలువల హద్దులను గుర్తించాలన్నారు,ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో భాగంగా నీటిపారుదల, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పరిష్కరించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజు, తాహసిల్దార్ రాజు, నీటిపారుదల శాఖ ఏఈఈ మీరజ్, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎంతోమందికి పునర్జన్మనిస్తున్న ప్రాణదాత కటుకం గణేష్







**- మనిషికి జన్మనిచ్చేది అమ్మ - పునర్జన్మ నిచ్చేది రక్తదాత**
**- యువకుల్లో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించిన కటుకం గణేష్**
**- 4250 పైగా రక్తదాతలను సేకరించిన గణేష్**
**- 17 సంవత్సరాలుగా సేవలందిస్తున్న గణేష్**
**- రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉమ్మడి జిల్లా ఉత్తమ సామాజిక సేవకుడిగా అవార్డు గ్రహీత**
**- సామాజిక సేవకుడు రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ తో ప్రత్యేక ఇంటర్వ్యూ...!**

**కోరుట్ల / జగిత్యాల ( మన వెలుగు ) అక్టోబర్ 22 :** యువతలో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించేందుకు చేసిన ప్రయత్నం ఫలించింది. ఇప్పటివరకు మరికొంత యువతలో ఇంకా అపోహాలు తొలగి పోలేవు రక్తదాన ఆవశ్యకతను వివరించి రక్తదాతలను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రభుత్వ పక్షాన కూడా కార్యక్రమాలు గణేష్ నిర్వహించారు. గత 17 సంవత్సరాలలో నా విన్నపానికి స్పందించి సకాలంలో రక్తదానం చేసిన దాతలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు.

**నా ఆలోచన కటుకం గణేష్....**

నా ఆలోచనకనుగుణంగా ముందడుగు వేసిన యువజనుల, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు మరువరానిది. ప్రాణాలు నిలిపేది రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ ప్రసాదించేది రక్తం అందుకే రక్తదానాన్ని ప్రాణదానంతో సమానమంటారు.

**ప్రాణాలు పోసే శక్తి మనకు ఉందా...**

అంతా దైవదీనం...అంటూ ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని చూసి నిట్టూరిస్తాము. కానీ ఒక రకంగా ప్రాణం పోసే శక్తి వైద్యులకే కాదు మనకు కూడా ఉందనే విషయాన్ని విస్మరిస్తున్నాము. రక్తదానంతో ఎందరికో జీవితాలను ఇవ్వగలరని, మరెందరికో పునర్జన్మను కల్పించే అవకాశం ఒక రక్తదాతకే ఉందనే విషయాన్ని యువతరం గుర్తుంచుకోవాలి.

రక్తదానంపై నానాటికి యువతలో సరైన అవగాహన లేకపోవడం రక్తదానంపై భయానికి గురవడం ఇంకా ఉంది.కనుకనే ఇప్పటికీ అత్యవసర సమయాలలో సకాలంలో రక్తం అందక ఎందరో మృత్యువాతకు గురవుతున్నారు.రక్త నిధి కేంద్రాలలో సైతం రక్తం అందుబాటులో రక్తం లేకపోవడంతో అత్యవసర శాస్త్ర చికిత్సల సమయాలలో వైద్యులు సైతం శాస్త్ర చికిత్స చేసేందుకు వెనుకంజ వేస్తున్నారు.మరి అంతటి మహోన్నత రక్తదానంపై యువతలో అవగాహన కల్పిస్తూ గత 17 సంవత్సరాలలో వేలాదిమంది యువత తో రక్తదానం చేయించి రక్తదాన సంధానకర్తగా ముందుకు సాగుతున్నాను.

**కటుకం గణేష్ గురించి....**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, కోరుట్ల సిటీ కేబుల్ రిపోర్టర్ కటుకం గణేష్ 2007 సంవత్సరంలో కోరుట్ల పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పటల్లో ప్రసవ సమయంలో మహిళకు సకాలంలో రక్తం అందక కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ప్రత్యక్షంగా అక్కడే ఉన్న కటుకం గణేష్ చలించి వెంటనే ఓ మిత్రునితో రక్తదానం చేయించి తల్లి బిడ్డల సుఖ ప్రసవానికి దోహదపడ్డారు.ఇలాంటి అత్యవ సర సందర్భాలలో రక్తదాతలు అందుబాటులో ఉంటే ఎవరి ప్రాణాలైనా కాపాడవచ్చునే ఆయనలో ఆలోచన.

**బీజం పడింది ఇక్కడే...!**

తన ఆలోచనకనుగుణంగా ప్రణాళిక రూపొందించుకున్న గణేష్ పట్టణంలోని యువజన, స్వచ్ఛంద సంస్థల సభ్యులను కలిసి రక్తదానంలో వారి బాగస్వామ్యతను తెలియపరిచారు.గణేష్ ఆలోచనల కనుగుణంగా పట్టణంలోని యువజన సంఘాల సభ్యులు తమ తమ రక్త నమూనా వివరాలను ఆయనకు అందించారు. రక్తన మూనాలు తెలియని వారికి ల్యాబ్ టెక్నీషియన్ అసోసి యేషన్ సహకారంతో రక్త నమూనా పరీక్షలు నిర్వహిం చారు. ఇలా ఇప్పటివరకు వందలాది మంది రక్త నమూనాల వివరాలను వారి ఫోన్ నెంబర్లను సేకరించుకున్న గణేష్ నాటి నుండి నేటి వరకు ఎక్కడ రక్త దాతల విషయంలో వెనకంజ వేయలేదు గణేష్ విన్నపానికి స్పందించిన ఎందరో యువకులు రక్తదానంపై అవగాహన కల్పించుకుని స్వచ్ఛందంగా రక్తదానంపై తమ సుముఖతను తెలియపరుస్తూ తమ వివరాలను గణేష్ కు అందించారు అంతేకాకుండా అత్యవసర శాస్త్ర చికిత్సల సమయంలో, ప్రసవాల సమయంలో కూడా ప్రాణదాతలయ్యారు. ఈ ఉద్యమం కోరుట్ల పట్టణానికి పరిమితం కాకుండా జగిత్యాల, కరీంనగర్, మెట్ పల్లి, ఆర్మూర్, హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు సైతం గణేష్ విన్నపంతో రక్తదానం చేసిన దాతలు కోకొల్లలు. ఇలా 2007 సంవత్సరంలో గణేష్ ప్రారంభించిన ఈ రక్తదాన ఉద్యమం గడిచిన 17 సంవత్సరాల కాలవ్య వధిలో పలు యువజన, స్వచ్ఛంద దాతల సహకారంతో సుమారు 4250 మందికి పైగా రక్త దానాలు పూర్తయ్యా యంటే ఇదొక్క అసాధారణ కార్యక్రమం అని అనుకోక తప్పదు.ఇంతటి అసాధారణ కార్యక్రమాన్ని చేపట్టి రక్తదాన సంధానకర్తగా తన ఆశయాన్ని నెరవేర్చుకున్న కటుకం గణేష్. సామాజిక దృక్పథానికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా-2015 సంవత్సరంలో ఆనాటి ఆర్థిక శాఖ మంత్రి, ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉత్తమ సామాజిక సేవకుడిగా -2015 లో అవార్డును అందుకున్నారు.అలాగే ప్రొఫెసర్ జయశంకర్ స్మారక రాష్ట్రస్థాయి పురస్కారం, కాళోజీ పురస్కారం, గ్రామీణ కళాజ్యోతి జీవిత సాఫల్య పురస్కార్ అవార్డు, కోరుట్ల కు చెందిన ఈ తరం యూత్ ద్వారా బెస్ట్ బ్లడ్ మోటివేటర్-2010 అవార్డు, జగిత్యాల కళాశ్రీ వారిచే రాష్ట్రస్థాయి అవార్డు, కోరుట్ల కు చెందిన శాంతి యూత్ ద్వారా సామాజిక సేవకుడిగా ఉగాది పురస్కారం, రక్తదానంపై విశేష కృషి చేస్తూ యువతలో అవగాహన కల్పించినందుకు ఐ.బి యూత్ వారి ఆధ్వర్యంలో సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు పురస్కారం అందుకున్నారు.అలాగే కేరళ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో సినీ నటుడు శివారెడ్డి చేతుల మీదుగా జీవిత సాఫల్య పురస్కార్ అవార్డు అందుకున్నారు.మెట్ పల్లి స్నేహాలయ యూత్ ద్వారా రక్తదాన అవార్డు, జగిత్యాల జిల్లా యువజన సంఘాల సమితి ద్వారా రాష్ట్రస్థాయి అవార్డు, ఆహా ఫౌండేషన్ ద్వారా సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు.కోరుట్ల ఒకినోవ మార్షల్ ఆర్ట్ వారి ద్వారా రాష్ట్రస్థాయి అవార్డు, తెలుగు వెలుగు ఫౌండేషన్ ద్వారా జాతీయ మహానంది అవార్డును-2022 వేములవాడలో అందుకున్నారు.అంజలి మీడియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న2023 అవార్డు, జీర్డ్స్ సేవా పురస్కార్ 2024 అవార్డు, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్, పెన్షనర్ అసోసియేషన్ వారు విశిష్ట రక్తదాన సంధానకర్త అవార్డు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్మారక పురస్కార్2024 అవార్డు, అందుకున్నారు. అంతేకాకుండా ఇలా చెప్పుకుంటూ పోతుంటే కోరుట్ల పట్టణంలో రక్తదానంలో చేస్తున్న కృషిని గుర్తించి మరెన్నో అవార్డులు కటుకం గణేష్ కు వివిధ ప్రముఖులచే, స్వచ్ఛంద సంస్థలచే, యువజన సంఘాలచే, ఇలా ఎన్నో ఎన్నెన్నో అవార్డులను, ప్రశంసలను, పురస్కారాలను గణేష్ అందుకున్నారు.

**ప్రజల మాట...ప్రముఖుల మాట... ప్రతి ఒక్కరి నోట....**

ఇంకా అదే ఉత్సాహంతో ఇప్పటివరకు కూడా సేవా రంగంలో ముందు నిలవడం నిజంగా గర్వకారణం... సాధించాలనే తాపత్రయం ఉంటే అద్భుతాలు సృష్టించ గలం అనే నానుడికి తగినట్లు గణేష్ కార్యాచరణ వేలాది మందికి ప్రాణాలు పోసిందంటే గణేష్ యొక్క కృషి,పట్టు దలను ఈ సందర్భంగా ఆయనను మనస్ఫూర్తిగా అభినందించాల్సిందే. ప్రత్యేకంగా పురస్కారాలు, ప్రశంసాలు, సన్మానాలు కన్నా గొప్పగా ప్రాణాపాయ స్థితిలో అత్యవసర సమయాల్లో సమయానికి రక్తాన్ని ఏర్పాటు చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడి వారి కుటుంబ సభ్యుల గుండెల్లో చిరకాలంగా నిలిచిపోయారు అనడానికి ఎలాంటి సందేహం లేదు.

**ఈ ఇంటర్వ్యూలో సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ మాట్లాడుతూ...**

ఒక మనిషికి అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాడు... కాబట్టి ప్రతి యువత వయసుతో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన యువకుల నుండి 50 సంవత్సరా ల లోపు ప్రతి ఒక్కరు రక్తదానం చేయొచ్చు దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరో ప్రాణాన్ని కాపాడి ప్రాణదాతగా నిలబడి మీ జీవిత ధ్యేయాన్ని సాధించాలని నా విన్నపానికి స్పందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన రక్తదాతలకు మనస్ఫూర్తిగా నా యొక్క పాదాభివందనాలు తెలియజేస్తున్నాను.

# సీఎం రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలంటూ జిల్లా ఎస్పీని కలిసిన మాజీ మంత్రి

## గత ప్రభుత్వంలో నిరసనలు వ్యక్తం చేస్తే ఎలాంటి కేసులు నమోదు చేయలేదన్నారు



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 22 :** మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిపై ఆదిలాబాద్ లో కేసు నమోదు చేయాలనీ ఎస్పి ఆలం గౌస్ ,ను మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్ చేశారు. బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చీటింగ్ కేసులు నమోదు చేయాలనీ మాజీ మంత్రి, బీ.ఆర్.ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉట్నూర్ లో బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కేసులు నమోదు చేయడాన్ని ఎస్పీ వద్ద ప్రస్తావించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి... వాటిని నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమయిందని, ప్రజలను మోసం చేసిన సీఎం పై చీటింగ్ కేసులు నమోదు చేయాలనీ కోరారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల వేల అనేక బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రిపై చీటింగ్ కేసులు నమోదు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రోకండ్ల

## 24 న జిల్లా కేంద్రంలో కేటీఆర్ చేపట్టే రైతు ఐక్యవేదిక సభకు తరలి రావాలి

### - మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 22 :** బూటకపు హామీలతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయంలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై బీ.ఆర్.ఎస్ రైతు ఐక్యవేదికను ఏర్పాటు చేసి ఉద్యమబాట పట్టిందని ఆ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగురామన్న అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ఈనెల 24 న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొననున్న సభ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగిపోయాయని, రైతు భరోసా ఎగ్గొట్టి ప్రభుత్వం రైతుల ఉసురు తీసుకుంటో%శీ%దన్నారు. ఆరు గ్యారంటీలను చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమయిందన్నారు. కాంగ్రెస్ 300 రోజుల పాలనలో ఇప్పటికీ 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. ఎకరానికి పదిహేను వేల రూపాయల రైతు భరోసా, పెన్షన్ల పెంపు, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం వంటి హామీలను బుట్టదాఖలు చేశారన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా కాబినెట్ సబ్ కమిటి పేరిట కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఆదిలాబాద్ లో పండించే అత్యంత నాణ్యమైన పత్తికి గుజరాత్ కంటే తక్కువ ధరను కల్పించినా ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదన్నారు. రైతాంగం సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ధర్నాలు చేపడుతున్న



తమపై కేసులు నమోదు చేస్తున్నారన్న ఆయన... అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన సిఎం పై కేసులు ఎందుకు పెట్టట్లేదని ప్రశ్నించారు. ఈనెల 24న రాం లీలా మైదానంలో ప్రభుత్వ వైఫల్యాలపై కేటీఆర్ శంఖారావం పూరించనున్నారని, ఈ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ అధ్యక్షులు రోకండ్ల రమేష్, పట్టణ అధ్యక్షులు అజయ్, ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, గంద్రత్ రమేష్, కుమ్రా రాజు,వేణుగోపాల్ యాదవ్, పరమేశ్వర్,నవతే శ్రీనివాస్, సోనేరావ్, ఐయూబ్. తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర ప్రభుత్వం నిధులతో జిల్లా కేంద్రంలో గిరిజన కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం

## - ఆర్టికల్ 275/1 కింద 75 లక్షలు మంజూరు
## - భూమి పూజ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 22 :** కేంద్ర ప్రభుత్వం నిధులతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక గిరిజన కళాశాల లో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం గిరిజన సంక్షేమ శాఖ నుండి ఆర్టికల్ 275/1 కింద 75 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ జీ .నగేష్ మాట్లాడుతూ... గిరిజన బాలుర జూనియర్ కళాశాలలో సుమారుగా 1000 మంది విద్యార్థులు అభ్యాసిస్తున్నారన్నారు. అదనపు తరగతి గదుల కోసం రూపాయలు 75 లక్షల తో గదుల నిర్మాణం చేపడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ,సిబ్బంది మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరినట్లు తెలిపారు. వారి కోరిక మేరకు ఈ నిర్మాణం పూర్తయ్యేలోగా మరిన్ని నిధులు తో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. నైతికమైనటువంటి విద్యను బోధించాలని ఉపాధ్యాయులను సూచించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు జిల్లా నాయకులు. సుభాష్ అశోక్ రెడ్డి ముకుందరావు రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి

## - ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు ) అక్టోబర్ 22 :**ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వం డిగ్రీ కళాశాల ను మంగళవారం రోజు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.విధ్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. బాసర,తానూర్, లోకేశ్వర్ మండల విద్యార్థులకు సౌకర్య వంతము గా ఉంటుందన్నారు. డిగ్రీ కళాశాలను విద్యార్థు లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని బైంసా, నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరహాలో ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కళాశాల మంజూరు కావాలని ముధోల్ మండల వాసులు ,ముధోల్ గ్రామస్తులు వీడిసి సభ్యులు తదితరులు అందరూ కృషి చేశారన్నారు. వారి చిరకాల కోరిక ఇప్పుడు నేరవేరటం సంతోషంకరమన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ కళాశాల కృషి చేసిన ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కు , వీడిసి సభ్యులకు, మాజీ సర్పంచ్ వెంకటపూరు రాజేందర్ కు ,గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య, నిర్మల్ ప్రిన్సిపాల్ సుధాకర్, ముధోల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీల్ ,విడిసీ అధ్యక్షుడు నారాయణ, కోశాధికారి సాయినాథ్,మండల బిజెపి అధ్యక్షుడు కోరిపోతన్న, నాయకులు రోళ్ల రమేష్ , సాంవ్లీరమెష్.తాటివార్ రమెష్, ,దశరథ్ ,సుదర్శన్, శ్రీనివాస్,పోతన్న, సాయిరాం ,గ్రామస్తులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ లో రహస్యంగా గడిపిన చైనా బిజినెస్ మేన్!

పాకిస్తాన్ జూలై 03 (నేస్తం) : అపర కుబేరుడు అలీబాబా సంస్థ వ్యవస్థాపకుడు జాక్ మా... పాకిస్తాన్ లో ప్రత్యక్షమయ్యారు. ఈ విషయాన్ని పాకిస్తాన్ మీడియా సంస్థ "ది ఎక్స్ ప్రెస్ ట్రిబ్యూన్" తెలిపింది. పాక్ లో జాక్ మా అడుగు పెట్టినట్లు బోర్డ్ ఆఫ్ ఇన్వెస్ట్ మెంట్ మాజీ ఛైర్మన్ ముహమ్మద్ అజ్ఫర్ అహ్సాన్ చెప్పినట్లు పాక్ మీడియా సంస్థ వెల్లడించింది. దీంతో ఈ టాపిక్ ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.అవును... చైనా ప్రభుత్వంతో విభేదించి ప్రాస్తుతం అజ్ఞాతంలో ఉన్న ఆ దేశ అపర కుబేరుడు పాకిస్థాన్ లో ప్రత్యక్షమయ్యారు. అయితే దానికి కారణం పూర్తిగా తెలియనప్పటికీ... వ్యాపారా సామ్రాజ్యం చైనా నుంచి పాక్ కు తరలించడానికే అనే చర్చ ఆన్ లైన్ వేదికగా మొదలైంది.అయితే ఈ చర్చ తెరపైకి రావడానికి కూడా బలమైన కారణం ఉంది.ఈ-కామర్స్ టెక్నాలజీ వంటి రంగాల్లో ప్రముఖ వాణిజ్య వేత్తగా ఉన్న జాక్ మా... అలీబాబా గ్రూప్ ను స్థాపించి అపరకుబేరుడిగా ఎదిగారు. దీంతో.. చైనా అధికారులు జాక్ మా ను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం మొదలుపెట్టారు. ఇందులో భాగంఘా... ఆయన కంపెనీలపై దర్యాప్తు సంస్థలు వరుసగా దాడులు చేసి ఆర్థిక పరంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయి.దీంతో... అలీబాబా యాంట్ గ్రూప్ తీవ్రంగా నష్టపోయాయి. ఫలితంగా ఈ పరిస్థితులన్నింటినీ గమనించి కొంతకాలం భరించిన జాక్ మా... 2021 చివర్లో చైనాను వీడి అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అప్పటినుంచి ఏడాది పాటు బయట ప్రపంచానికి కనిపించకుండా తిరిగారు. ఆ సమయంలో ఆస్ట్రేలియా థాయ్ లాండ్ దేశాల్లో కనిపించినట్లు ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టేవి.ఆ పరిస్థితుల్లో కనిపించకుండా తిరిగిన జాక్ మా ఇప్పుడు సడన్ గా పాక్ లో ప్రత్యక్షమవ్వడంతో కొత్త చర్చ తెరపైకి వచ్చింది. జూన్ 29న లాహోర్ లో అడుగు పెట్టిన జాక్ మా.. 24 గంటల పాటు అక్కడే ఓ ప్రైవేట్ ప్రాంతంలో గడిపి.. అనంతరం అదే విమానంలో ఉజ్బెకిస్తాన్ కు వెళ్లారట.అయితే జాక్ మా అతని బృందం.. పాకిస్తాన్ లో వ్యాపార అవకాశాలను అన్వేషించేందుకు పర్యటించినట్లు కథనాలొస్తున్నాయి. ఇందులో భాగంగా తన వ్యాపార సామ్రాజ్యాన్ని పాక్ లో నెలకొల్పేందుకు అనువైన ప్రాంతాల గురించి ఆరాతీయడంతో పాటు.. ఆ దేశంలో వ్యాపార వేత్తలతో భేటీ వివిధ వాణిజ్య ఛాంబర్ ల అధికారులతో మంతనాలు జరిపినట్లు తెలుస్తుంది.అయితే ఈ విషయాల పై స్పందించిన బీఓఐ మాజీ ఛైర్మన్ ముహమ్మద్ అజ్ఫర్ అహ్సాన్... జాక్ మా పర్యటన తన వ్యక్తిగత ప్రయోజనాల కోసమేనని ట్వీట్ చేశారు. ఇదే సమయంలో ఆయన పర్యటన వివరాలు చైనా రాయబార కార్యాలయ అధికారులకు కూడా తెలియదని ఆ ట్వీట్ లో పేర్కొన్నారు. జాక్ మాతో పాటు ఏడుగురు వ్యాపారవేత్తల ప్రతినిధి బృందం పాకిస్తాన్ తిరిగింది. వారు ఎందుకు పాక్ పర్యటన చేశారు.. ఏదైన వ్యాపారం కోసం ప్లాన్ చేస్తున్నారా.. దీని వెనుక ఏదైన చైనా కుట్ర ఉందా అనేది ఇంతవరకు తెలియదు. జాక్ మా తోపాటు మరికొందరు చైనా వ్యాపారులు ఉండటం ఈ అనుమానాలకు కారణంగా మారుతున్నాయి.జాక్ మా పర్యటనలో కొందరు పాక్ బిజినెస్ దిగ్గజాలు సమావేశం నిర్వహించారు. అయితే, ఎలాంటి ఒప్పందాలు అయినట్లుగా నిర్ధారణ కాలేదు. జాక్ మా పర్యటన పూర్తిగా వ్యక్తిగతం అని పాక్ ప్రముఖులు సోషల్ మీడియాలో తెలిరు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**నూతన పట్టణ కార్యదర్శిగా దండెంపల్లి సత్తయ్య**
**మహాసభలో పలు సమస్యలపై తీర్మానాలు**
**అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి**
**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం**

**నల్గొండ ప్రతినిధి ( మన వెలుగు ) అక్టోబర్ 22 :** మంగళవారం సుందరయ్య భవన్ లో సిపిఎం పట్టణ కమిటీ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సలీం మాట్లాడుతూ గత నెల రోజులుగా నల్గొండ పట్టణంలోని 20 శాఖల మహాసభలు నిర్వహించుకుని ఆదివారం నల్గొండ పట్టణ మహాసభ ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ మహాసభలో నల్గొండ పట్టణంలో ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను గుర్తించి పలు తీర్మానాలు చేసి పోరాటాల కార్యాచరణ రూపొందించడం జరిగిందని అన్నారు. నల్లగొండ పట్టణంలో ఇండ్లు లేని పేదలు వేలాదిమంది ఉన్నారని ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాలు స్థలం ఇచ్చి ,కేంద్రం ఐదు లక్షలు, రాష్ట్ర 5 లక్షలు మొత్తం పది లక్షలు రూపాయలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. 1994 లో సిపిఎం ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి ఉన్న కాలంలో పేదలకు అనేక కాలనీలు నిర్మించారని గుర్తు చేశారు .ఆ తర్వాత ఇండ్లు కానీ, ఇంటి స్థలం కానీ ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. తక్షణమే పట్టణంలో నిర్మించిన 552 ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పించి లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. నలగొండ పట్టణం నడిమధ్య నుండి వెళుతున్న 565 జాతీయ రహదారి నిర్మాణం ఆప్షన్ త్రి రద్దుచేసి ఒకటి లేదా రెండు ఆప్షన్స్ ప్రకారం నిర్మాణం చేసి పట్టణ విస్తరణ మరియు అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. జిల్లా కేంద్రం లో ఉన్న పానగల్లును లతీఫ్ సాబ్ గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి తగిన నిధులు కేటాయించాలని కోరారు. పట్టణంలో అసంఘటిత కార్మికుల కు పనుల కోసం అడ్డాలు ఏర్పాటుచేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలని, పట్టణంలోని నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాల కోసం ఐటీ టవర్ కు అధిక కంపెనీలు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలీన పంచాయితీలలో అభివృద్ధికి నోచుకోలేదని ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరింపచేసి పేదలకు పని కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ విద్య వైద్యం పేదలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పించి అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు. పట్టణంలో ఆగిపోయిన రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం మహాసభలో తీర్మానాలు చేశామని ఉద్యమాలకు తగిన ప్రణాళికల రూపొందించుకున్నామని తెలిపారు. నూతనంగా నల్లగొండ పట్టణ కార్యదర్శి గా దండంపల్లి సత్తయ్య తో పాటు మరో 19 మంది పట్టణ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, అద్దంకి నరసింహ, గాదె నరసింహ, పాక లింగయ్య, గంజి నాగరాజు ,కోట్ల అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చైనాలో ఈ వంతెన ఓ అద్భుతం.. ప్రకృతి అందాలు, నీటిపై తేలియాడుతూ నడిచే కార్లు..



చైనా జూలై 03 (నేస్తం) : చైనాలోని షిజిగువాన్ ప్రావిన్స్‌లోని లోయలో ప్రవహించే నదిపై నిర్మించిన వంతెన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ వంతెనను మొదటిసారి చూస్తే, ఈ వంతెన నదిపై తేలియాడుతున్నట్లు.. దానిపై వాహనాలు దూసుకుపోతున్నట్లు అనిపిస్తుంది. ఈ వంతెన అద్భుతాలను చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి ఇక్కడికి వస్తుంటారు.ప్రపంచంలో అనేక వింతలు విశేషాలున్న పదేశాలున్నాయి. ప్రకృతి వింతలు చూస్తే అబ్బో అంటూ ఆశ్చర్యంగా చూస్తాం.. అంతేకాదు ఇవి మానవుల సృష్టా.. ప్రకృతి మనిషికి ఇచ్చిన అద్భుతమైన సృష్టా అని ఆలోచిస్తారు. కొన్నింటిని చూస్తే ఇలాంటివి చూడాలంటే అదృష్ట వంతులకే సాధ్యం అని ఆలోచిస్తారు. నేటి కాలంలో ఎంతగానో సైన్స్ అభివృద్ధి చెందింది. సాంకేతికత సహాయంతో మానవులు కూడా ప్రకృతి అందాలను కృతిమంగా సృష్టించగలడు. వీటిని చూసిన జనం ఒకొక్కసారి అయోయమయానికి గురవుతారు. అలాంటి ఒక అద్భుతం చైనాలో ఉంది. ఇది చూసిన అందరూ షాక్ అవుతున్నారు.

వాస్తవానికి చైనాలోని షిజిగువాన్ ప్రావిన్స్‌లోని లోయలో ప్రవహించే నదిపై నిర్మించిన వంతెన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ వంతెనను మొదటిసారి చూస్తే, ఈ వంతెన నదిపై తేలియాడుతున్నట్లు.. దానిపై వాహనాలు దూసుకుపోతున్నట్లు అనిపిస్తుంది. ఈ వంతెన అద్భుతాలను చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి ఇక్కడికి వస్తుంటారు. నదిలో తేలుతూ ఈ వంతెనపై డ్రైవింగ్ చేస్తూ ఆనందిస్తారు. ఈ వంతెన నదిపై తేలియాడుతున్నట్లు కనిపిస్తుంది.. వంతెన మీద ప్రయాణించే వాహనాలు గాల్లో పరుగెడుతున్నట్లు కనిపిస్తుంది.

చైనాకు నైరుతి దిశలో హుబే ప్రావిన్స్‌లోని జువాన్ కౌంటీలో ఉన్న షిజిగువాన్ ఫ్లోటింగ్ బ్రిడ్జ్ తన అందంతో ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులను ఆకర్షిస్తుంది. పచ్చని చెట్లు, నదితో ప్రకృతి రమణీయ దృశ్యాలతో అలరించే ఈ ప్రదేశం సందర్శించదగినది. అంతేకాదు ఈ వంతెన మీద ప్రయాణం ప్రజలకు అద్భుతమైన అనుభూతిని ఇస్తుంది. దానిపై వెళ్లే వాహనాలు బ్రిడ్జిపై కాకుండా నీటి ఉపరితలంపై కదులుతున్నట్లు కనిపించడంతో పాటు ఈ నది కూడా కదులుతున్నట్లు వాహనంలో కూర్చున్నవారు భావిస్తున్నారు.=: జపాన్ చేస్తోన్న పనితో ఉప్పు, చేపలు కొనుగోలుకి ఎగబడుతున్న కొరియన్స్.. మానవాళిని ప్రమాదంలో నెడుతుందన్న చైనా
యుద్ధంలో హనుమంతుడు మమ్మల్ని రక్షిస్తాడు.. గీతాసారం ప్రకారం జెలెన్స్కీ కి శిక్ష తప్పదంటున్న రష్యా కమాండర్ఈ వంతెన 500 మీటర్ల పొడవు మరియు 4.5 మీటర్ల వెడల్పుతో వంకర నదిపై నిర్మించబడింది. ఈ ప్రత్యేకమైన వంతెనను చూడటానికి ప్రతిరోజూ 10 వేల మందికి పైగా పర్యాటకులు ఇక్కడకు వస్తారు. ఈ వంతెన చుట్టూ ఒక అడవి ఉంది. ఇది నది అందాన్ని పెంచుతుంది. నిజంగా మనం చూసినా.. తయారు చేసిన ఇంజనీర్‌కి సెల్యూట్ చేస్తాం.


# తెలుగు రాష్ట్రాల్లో కాదు.. మందుల పిచికారీ కోసం హెలికాప్టరే కొనేశాడు

జూలై 03 (నేస్తం) : చేతిలో డబ్బులు ఉంటేనే సరిపోదు. దాన్ని సరైన పద్ధతిలో ఖర్చు చేసే తెలివి ఉండాలి. తెలుగు రాష్ట్రాలకు చెందిన రైతుల్లో తోపు రైతులు.. వందల కోట్ల ఆస్తులున్న బడా రైతులకు కొదవ లేదు. అయినప్పటికీ.. వ్యవసాయంలో వస్తున్న వినూత్న విధానాల్ని.. అందుబాటులోకి వచ్చిన సాంకేతికతను వినియోగిస్తూ వ్యవసాయం చేసే విషయంలో ఇప్పటికి వెనుకబడే ఉన్నాం.పూర్తిగా వెనుకబడిపోయిన రాష్ట్రంగా.. సాంకేతికతను అందిపుచ్చుకోవటంతో తెలుగు రాష్ట్రాలతో పోలిస్తే.. ఎక్కడో దూరన ఉన్నట్లుగా చెప్పుకునే రాష్ట్రానికి చెందిన ఒక రైతు చేసిన పని ఇప్పుడు ఆసక్తికరంగానే కాదు.. హాట్ టాపిక్ గా మారింది. అవును.. డెవలప్ మెంట్ కు సదూరాన ఉండే ఛత్తీస్ గఢ్ రాష్ట్రానికి చెందిన రాజారాం అనే రైతు మాత్రం రూ.7 కోట్లు ఖర్చు చేసి మరీ ఒక హెలికాప్టర్ ను కొనుగోలు చేశారు. నాలుగు సీట్లు ఉన్న ఈ హెలికాప్టర్ ను.. పంట మీద పురుగు మందులు చల్లేందుకు వీలుగా.. మార్పులు చేయిస్తున్నారు. త్వరలో రానున్న ఈ హెలికాప్టర్ వ్యవహారం ఇప్పుడు అందరి నోటా నానుతోంది.సంపన్న తెలంగాణ రాష్ట్రానికి కేవలం 300కిమీ దూరంలో ఉండే ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని కొండగావ్ జిల్లాకు చెందిన రాజారాం త్రిపాఠి తన వెయ్యి ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని పర్యవేక్షించేందుకు వీలుగా రూ.7 కోట్లు పెట్టి హెలికాప్టర్ ను కొనుగోలు చేశారు.హాలాండ్ కు చెందిన రాబిన్సన్ కంపెనీకి చెందిన ఆర్ 44 మోడల్ హెలికాప్టర్ ను ఆయన బుక్ చేసుకున్నారు. పురుగుమందుల పిచికారీతో పాటు.. ఇతర వ్యవసాయ పనులకు అనుగుణంగా ఈ హెలికాప్టర్ లో మార్పులు చేయిస్తున్నారు. త్వరలో సదరు రైతు చేతికి రానున్న ఈ హెలికాప్టర్ వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారటమే కాదు.. ఇలాంటి పనే తెలుగు రాష్ట్రాల్లో ఎవరూ ఎందుకు చేయటం లేదన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది.తాను ఇంగ్లండ్.. జర్మనీలో పర్యటించిన సందర్భంలో ఎరువుల పిచికారీ కోసం హెలికాప్టర్ల వినియోగాన్ని చూశానని.. దీంతో మెరుగైన ఫలితాలు వస్తాయన్న విషయాన్ని తెలుసుకొని హెలికాప్టర్ కొనుగోలుకు డిసైడ్ అయినట్లుగా చెబుతున్నారు. హెలికాప్టర్ కొనగానే సరిపోదు.. దీన్ని సరైన రీతిలో నడపాలి. అందుకు సంబంధించిన అనుమతులు తప్పనిసరి కదా? అన్న సందేహం రావొచ్చు. రైతు రాజారాం దాని గురించి ఆలోచించకుండా ఉంటారా? ఇదే ప్రశ్నకు బదులిచ్చిన రాజారాం.. 'నా కొడుకు.. తమ్ముడ్ని ఉజ్జయినిలోని ఏవియేషన్ అకాడమీకి పంపా. పైలెట్ శిక్షణ ఇప్పించనున్నా" అంటూ బదులిచ్చారు. ఇంతలా ఆలోచిస్తున్న ఈ రైతు బ్యాక్ గ్రౌండ్ ఏమిటన్నది చూసినప్పుడు బోలెడన్ని ఆసక్తికర విషయాలు వెలుగు చూస్తాయి. 1998లో తాను చేస్తున్న



బ్యాంక్ జాబ్ ను వదిలేసి.. తెల్ల నేలతాడి.. నల్ల మిరియాలను పండించటం షురూ చేశారు. ఒక హెర్బల్ కంపెనీని నిర్వహిస్తున్నారు. అంతేకాదు.. 400 మంది గిరిజన కుటుంబాలతో కలిసి వెయ్యి ఎకరాల్లో సేంద్రియ ఎరువుల్ని వినియోగించేలా చేయటం ద్వారా ఉత్తమ రైతు పురస్కారాన్ని అందుకున్నారు. విదేశాలకు నల్ల మిరియాల్ని ఎగుమతి చేస్తున్నారు. వ్యవసాయాన్ని ఫ్యాషన్ గా చేస్తే.. ఫలితాలు ఎలా ఉంటాయన్న దానికి రాజారాం ఒక నిలువెత్తు ఉదాహరణగా చెప్పక తప్పదు.

# అంతరిక్షంలో పెళ్లి..! మరి విందు వినోదాలు ఎలా ఉంటాయో తెలుసా..?



చైనా: జూలై 03 (నేస్తం) : అంతరిక్షంలో ఎవరు పెళ్లి చేసుకుంటారని మీరు సందేహ పడొచ్చు. కానీ, అంతరిక్షంలో పెళ్లి చేసుకోవటం కోసం అప్పుడే బుక్కింగ్ మొదలైంది. ఈ కార్యక్రమానికి ముందే 1,000 టిక్కెట్లు అమ్ముడయ్యాయి. స్పేస్ వెడ్డింగ్‌ను ఎంజాయ్ చేయటం కోసం జంటలు%పెళ్లి అంటనే హడావుడి, హంగామా..రోజుల తరబడి ప్రిపరేషన్లు ఉంటాయి. కానీ, ఇక్కడ అవేవీ ఉండవు. వివాహ వేడుకకు ఉన్న అవాంతరాలను వదిలించుకుంటే, బహుశా దీని కంటే మెరుగైనది, అద్భుతమైనది మరోకటి ఉండదు. అంతేకాదు.. ఇక్కడ మరో మంచి విషయం ఏమిటంటే.. పెళ్లి అనంతరం ఉండే మిగిలిన ఫంక్షన్లకు మీకు ఓడ కూడా ఇస్తారు. అందులో మీరు హ్యాపీగా పార్టీ చేసుకోవచ్చు. 2024 నాటికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. స్పేస్ పెర్స్పెక్టివ్ కంపెనీ స్పేస్ వెడ్డింగ్‌ను ప్రారంభించింది. కార్బన్ న్యూట్రల్ బెలూన్‌లో కూర్చొని అంతరిక్షం నుండి భూమికి సంబంధించిన అందమైన దృశ్యాలను చూపించడం ద్వారా జంటలను అంతరిక్షానికి తీసుకెళ్లే వరకు కంపెనీ అన్ని ఏర్పాట్లు చేస్తుంది. 6 గంటల స్పేస్‌షిప్ నెప్ట్యూన్ విమాన ప్రయాణం సాగుతుంది. ఈ స్పేస్ డెస్టినేషన్ వెడ్డింగ్ లో అతిథులను 1,00,000 అడుగుల ఎత్తుకు తీసుకెళ్లనున్నారు.

# సాయిబాబా యోగశక్తి మహిమ



భక్తులను సంరక్షించ డంలో శ్రీ సాయిది ఒక విభిన్న మైన పద్ధతి. భక్తులు తన వద్ద కు రోగాలతో బాధపడుతూ వచ్చి తగ్గించమని ప్రార్థించి నప్పుడు విభిన్నమైన పద్ధతు లలో సాయి వారికి చికిత్స చేసేవారు. కొంతమందికి ఊ దీ, తీర్థ ప్రసాదాలను ఇవ్వ డం, మరికొంత మందికి తలపై చేయి పెట్టి లేదా రోగగ్ర స్తమైన శరీరపు భాగాన్ని తాక డం ద్వారా ఇంకొంతమందికి కలలో కనిపించి తీసుకోవల్సి న మందు తెలుపడం, కొందరి కి అపథ్యమైన ఆహారం స్వీకరించమనడం, ఇలా వివిధ రకాలుగా చికిత్స చే సి ఎన్నో ప్రాణాంతకమైన వ్యాధుల నుండి తమ భక్తులను శ్రీ సాయి రక్షించా రు. ప్రమాదకరమైన క్షయ రోగంతో బాధపడుతున్న భక్త భీమాజీ కి సాయి కలలో అతను బాధలు పడే టట్లు చేసి అతని రోగాన్ని తగ్గించారు. కలలో నరక యాతన అనుభవించిన తర్వాత జాగృత్ వ్యవస్థ లోనికి వచ్చాక అతని క్షయ రోగం మాయమైపో యింది. మరొక సందర్భంలో శిరిడీలో నివశిస్తుండ గా కాకా దీక్షిత్‌కు తీవ్రంగా జ్వరం వచ్చింది. లేవ లేకున్నాననీ, తనకు మందు ఇప్పించమని అతను శ్యామా ద్వారా శ్రీ సాయికి కబురు చేసాడు. సాయి కోపంతో "ప్రతీవారు కోరికలతో నా దగ్గరకు వచ్చే వారే! నేనేమీ వైద్యుడను కాను. అతనిని ఇంటికి వెళ్ళి పోమని చెప్పు" అని అన్నారు. "సాయీ కాకా మిమ్మ ల్నే నమ్ముకున్నాడు. ఇంత తీవ్రమైన జ్వరంతో అత నింటికి ఎలా వెళ్ళగలడు? దయచేసి అతని బాధను తగ్గించండి!" అని శ్యామా సాయిని వేడుకున్నాడు. అయినా సాయి మనసు మారలేదు. బొంబాయికి తిరిగెళ్లడానికి తనవద్ద శెలవు తీసుకోడానికి వచ్చిన దీక్షిత్‌తో సాయి "తక్షణమే ఇంటికి పో! ఎలా వచ్చిన జ్వరం అలానే పోతుంది. సీమ బాదం పప్పు, పిస్తా కలిపిన పాయసం శుభ్రంగా తిని తిరుగు. పడుకోకు" అని అన్నారు. శ్యామాను తోడు గా దీక్షిత్‌తో పంపించారు సాయి. బొంబాయి చేరేసరికి దీక్షిత్ వళ్ళు తీవ్రమైన జ్వరం తో కాలిపోతోంది. కుటుంబ సభ్యులందరూ ఆందోళన పడ్డారు. డాక్టర్లు మందులు ఇవ్వజూసారు కాని వాటిని దీక్షి త్ సున్నితంగా తిరస్కరించా డు. ఈ భౌతిక ప్రపంచంలోని డాక్టర్ల కంటే ఈ సృష్టి, స్థితి లయకారుడైన సాయిపైనే దీక్షి త్‌కు గురి. ఏ మందులు వేసు కోకుండా, సాయి చెప్పిన అప థ్యమైన ఆహారం తింటూ దీక్షి త్ హాయిగా వున్నాడు. జ్వరం దానంతట అదేపో యింది. శారీ రక రోగమే కాక అజ్ఞానమమే మానసిక రోగం కూడా తొలగాలి అందుకే బాధలను ఓర్చు కోవాలని (సబూరి) ఈ లీల ద్వారా మనకు తెలియ జేసారు. ఎటువంటి వ్యాధులు సంభవించినా సాయి సన్నిధిని శరణు వేడితే ఆ సద్గురువు అనుగ్రచహం వలన వాటంతట అవే మటుమాయమౌతాయి. మరొక సందర్భంలో సాయి భక్తుడైన రఘువీర పురందరే శిరిడీ యాత్రకు బయలుదేరినప్పుడు అ తని కుమారుడికి తీవ్రంగా జ్వరం వచ్చింది. అందు కనే అతని భార్య ప్రయాణం మానుకుంది. పురంద రే తల్లి ఆమెకు తోడుగా వుండిపోతానని అంది కాని ఆ అవసరం లేదని పురందరే ఆవిడను తనతో శిరిడీకి తీసుకువెళ్లాడు. అదే రోజు రాత్రి పురందరే భార్యకు శ్రీ సాయి కలలో కనిపించి, ఆమె కుమారుడి నుదిట ఊదీ పెట్టి ఆశీర్వదించి అంతర్ధానమయ్యారు. కల చెదిరి చూసేసరికి ఎవ్వరూ కనిపించలేదు. ఆ క్షణం నుండే ఆ బిడ్డకు జ్వరం తగ్గిపోయింది. ఏ మందుల అవసరం లేకుండానే క్షణాలలో తన బిడ్డ అనారోగ్యా న్ని తగ్గించిన శ్రీ సాయిబాబా భక్తవత్సలతకు, అపూ ర్వమైన యోగశక్తికి ఆ తల్లి మనస్సులోనే శత కోటి వందనాలు అర్పించింది.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి క్షేత్రం దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందింది. దీన్ని మొదట్లో లేములవాడ, లేంబాల వాటిక అనే పేర్లతోనూ పిలిచేవారని ఇక్కడున్న శాసనాల ద్వారా తెలుస్తోంది. రాజన్న అని నోరారా పిలుచుకునే ఈ రాజరాజేశ్వరస్వామి.. ఎంతో మహిమగల దేవుడని భక్తుల విశ్వాసం.క్షేత్రచరిత్ర/స్థలపురాణం: మాళవ ప్రభువైన రాజరాజ నరేంద్రుడు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు పౌరాణిక ఆధారాలు చెబుతున్నాయి. వేములవాడను చాళుక్యులు రాజధానిగా చేసుకొని పాలించినట్లు చరిత్రలో ఉంది. చాళుక్య రాజులలో మొదటి రాజు వినయాదిత్య యుద్ధమల్లుడు, అతని కుమారుడు అరికేసరి, ఆ తర్వాత రెండో యుద్ధమల్లుడు వేములవాడ కేంద్రంగా రాజ్యాన్ని పాలించారు. చాళుక్య రాజుల్లో చివరివాడు.. భద్రదేవుడి కుమారుడైన మూడో అరికేసరి అని దేవస్థానంలో ఉన్న శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. ఆలయ ప్రత్యేకత: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ధర్మగుండంలో పుణ్యస్నానం చేసి కోడెమొక్కు చెల్లించడం ఈ ఆలయ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఆ తర్వాతే భక్తులు స్వామిని దర్శించుకొని ప్రధాన పూజలైన కల్యాణం, అభిషేకం, అన్నపూజ, కుంకుమ పూజ, ఆకుల పూజ, పల్లకిసేవల వంటి కార్యక్రమాల్లో పాల్గొంటారు. భక్తుల్లో చాలామంది స్వామివారికి తమ తలనీలాలు సమర్పించి తమ ఎత్తు బంగారాన్ని(బెల్లం) స్వామికి మొక్కుగా చెల్లించి.. ఆపై దాన్ని స్వామి ప్రసాదంగా పంపిణీ చేస్తారు. ప్రతినెలా దాదాపు 10లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకొంటారని అంచనా.

ప్రధాన వేడుకలు: ఆలయంలో ఏటా మహాశివరాత్రి సందర్భంగా మూడురోజులపాటు వైభవంగా జాతర నిర్వహిస్తారు. సుమారు 5-6 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారు. ఆపై శ్రీరామనవమి సందర్భంగా జరిగే శివ కల్యాణోత్సవాలు ఈ క్షేత్రం ప్రత్యేకతల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. పదివేలమంది హిజ్రాలు, 25 వేల మంది శివపార్వతులు శ్రీరామనవమి రోజున శివుడిని పెళ్లాడతారు. అలాగే.. త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు, ముక్కోటి ఏకాదశి, దసరా నవరాత్రోత్సవాలూ ఇక్కడ విశేషంగా నిర్వహిస్తారు. మాస శివరాత్రి, ఏకాదశి రోజున స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి రోజున స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశిపూజ, మహాలింగార్చన చేస్తారు. ఇందులో పాల్గొనే దంపతులతో పాటు కుటుంబసభ్యులను అనుమతిస్తారు. కల్యాణపూజలో పాల్గొన్న భక్తులకు 20లడ్డూలు, భోజన వసతి కల్పిస్తారు.

ఆలయాన్ని ఉదయం 4 గంటలకు తెరిచి రాత్రి 10.20 గంటలకు పవళింపుసేవ అనంతరం మూసివేస్తారు.

ధర్మదర్శనం ఉచితం, ప్రత్యేక దర్శనం రూ. 20, ప్రత్యేక ప్రవేశదర్శనం రూ. 100

సాధారణ దర్శనం: ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, రాత్రి 7.30 నుంచి 8.30 వరకు

ప్రత్యేక దర్శనం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7.30 వరకు. ఒక టికెట్‌పై నలుగురిని మాత్రమే అనుమతిస్తారు.

ప్రత్యేక దర్శనం టికెట్లకు పరిమితి లేదు.

దర్శ సమయాల్లో ఎలాంటి విరామం లేదు.

ప్రత్యేక దర్శనం టికెట్ల వివరాలు: ప్రత్యేక దర్శనం రూ. 20, త్వరిత దర్శనం రూ. 100

ఆలయప్రాంగణంలోని ఉప ఆలయాలు

, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలా త్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం.

ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు లేవు. అన్ని చోట్లా ఉచిత దర్శనమే.

ఆర్జిత సేవలు.. ప్రధానపూజలు

ఆలయంలో.. తెల్లవారుజామున 4.35 గంటల నుంచి 5 గంటల వరకూ ఉచిత సర్వదర్శనం.

ధర్మదర్శనం, అభిషేకం ఉదయం 6.15 నుంచి 11.30 వరకు ఉచితంగా ఉంటుంది.

అన్నపూజ మధ్యాహ్నం 12.15 నుంచి 2 గంటల వరకు.. టికెట్ ధర రూ. 200, రూ. 600.

బిల్వార్చన, శివార్చన మధ్యాహ్నం 2.30 నుంచి 6 వరకు, టికెట్ ధర రూ.600.

ఆకుపూజ రూ. 150, మహాపూజ రూ. 100, పల్లకిసేవ రూ. 200, పెద్దసేవలు రూ. 350.

నిత్యకల్యాణం ఉదయం 10.30 నుంచి 12.30 వరకు.. టికెట్ ధర రూ. 1000.

అన్నపూజల నివేదన: ఉదయం 11.40 నుంచి మధ్యాహ్నం 12.10 వరకు.. టికెట్ ధర రూ. 200

శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం మధ్యాహ్నం 1 గంట నుంచి 3 వరకు, టికెట్ ధర రూ. 350

కుంకుమపూజ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు, టికెట్ ధర రూ. 150

మహాలింగార్చన సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 వరకు... టికెట్ ధర రూ. 1000

గండదీపార్చన ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర రూ. 5

కోడెమొక్కులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర సాధారణం రూ. 100, ప్రత్యేకం రూ. 200

ఆలయంలో పూజలకు ఆన్‌లైన్ సౌకర్యం లేదు.

ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయాలైన రామాలయం, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలత్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేకపూజలు లేవు. దేవతామూర్తుల పూజలు, టికెట్లు, పల్లకిసేవలు, పెద్దసేవలు, కల్యాణాలు

ఆలయంలో నిర్వహించే పూజలు నిర్వహించే సమయాలు

మధ్యాహ్న పూజ ప్రదోషకాల పూజ నిశికాల పూజఆలయంలో ఇతర పూజలు మాస శివరాత్రికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహాలింగార్చన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రదోశపూజ పునర్వసు నక్షత్రం రోజున మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, ఉప ఆలయాల్లో సదస్యం రేవతి నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఉపాలయంలో సదస్యంప్రత్యేక రోజులు.. విశిష్ట పూజల

# హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎన్ని ప్రయోజనాలో తెలుసా...



హిందూ మత విశ్వాసాల ప్రకారం, హనుమంతుడిని కలియుగ ప్రత్యక్ష దైవంగా పరిగణిస్తారు. ఆంజనేయుడి దర్శనంతో తమ జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని నమ్ముతారు. 2023 హిందూ పురాణాల ప్రకారం, ఆంజనేయ స్వామికి ఎంతో విశిష్టత ఉంది. చిరంజీవి అయిన మారుతీ నేటికీ భూమి తిరుగుతున్నాడని చాలా మంది నమ్మకం. ఆంజనేయుడిని ఆరాధించడం వల్ల ఇంట్లో సంతోషం, ఆనందం, సంపద, సానుకూల శక్తి పెరుగుతాయని నమ్ముతారు. ఇదిలా ఉండగా.. శ్రీరాముడికి భక్తుడైన ఆంజనేయ స్వామిని ప్రసన్నం చేసుకుంటే శ్రీరాముని ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. అంతేకాదు హనుమాన్ చాలీసా పఠించడం వల్ల మన జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో హనుమాన్ జయంతి రోజున హనుమంతుడిని పూజించి.. హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం... హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడు. హనుమ భక్తికి మెచ్చి శ్రీరాముడు ప్రసన్నుడయ్యేవాడని పురాణాల్లో వివరించబడింది. ఎక్కడై శ్రీరామ కీర్తనలు, రామ కథలు, రాముని పాటలు వస్తాయో.. అక్కడ ఆంజనేయస్వామి ఏదో ఒక రూపంలో వస్తారని, భక్తుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని చాలా మంది నమ్ముతారు. అలాగే మంగళవారం నాడు రావి ఆకులపై బెల్లం నూనెతో కలిపిన మిశ్రమాన్ని తీసుకుని, ఆ ఆకులపై రాముని పేరు రాసి ఆంజనేయుడికి నైవేద్యంగా పెడితే కష్టాల నుంచి విముక్తి లభిస్తుంది.

వాస్తు ప్రకారం, ఇంట్లో హనుమాన్ ఫోటో పెట్టాలనుకుంటే.. ఈ విషయాలు గుర్తుంచుకోండి...!

దుష్ట శక్తుల ప్రభావం తొలగిపోయేందుకు..
జయ హనుమాన జ్ఞానగుణసాగర
జయ కపీశ తిహుం లోక ఉజాగర..
రామదూత అతులితబలధామ
అంజనీ పుత్ర పవనసుతనామా..


ఈ శ్లోకాన్ని హనుమాన్ జయంతి రోజున ఒక్కసారి పఠిస్తే చాలు దుష్ట శక్తుల నుంచి విముక్తి లభిస్తుందని.. అంతేకాదు కొండంత ధైర్యం వస్తుందని పండితులు చెబుతారు. ఈ శ్లోకాలన్నీ పరమ పవిత్రమైన హనుమాన్ చాలీసాలో ఉన్నాయి.

**మంగళ, శనివారాల్లో..**

ఆంజనేయ స్వామికి సింధూరం అంటే ఎంతో ఇష్టం. తనకు ఎంతో ప్రీతికరమైన మంగళవారం, శనివారాల్లో పచ్చిమిర్చి సమర్పించడం వల్ల శు భప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా, హనుమంతునికి శనగలను సమర్పించడం ద్వారా అన్ని రకాల ప్రతికూల శక్తుల నుంచి విముక్తి లభిస్తుంది. హనుమాన్ చాలీసాను ప్రతిరోజూ పఠించడం వల్ల వ్యక్తి జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని, వారి జీవితంలో ఎలాంటి సమస్యా ఉండదని చాలా మంది నమ్ముతారు.

హనుమాన్ చాలీసా పఠించే వ్యక్తికి బలం, తెలివి, మేధస్సు పెరుగుతుంది.. అదే విధంగా అన్ని రకాల దుఃఖాలన్నీ దూరమవుతాయి. హనుమంతుడిని సానుకూలతకు చిహ్నంగా పరిగణిస్తారు. వాయుపుత్రుడైన హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల అన్ని రకాల వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని, ఆంజనేయుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని చాలా మంది నమ్ముతారు.

# గరుడ పురాణంలో దానధర్మాల విశేషాలు..



హిందూ మతంతో పాటు ఏ మతంలో అయినా దాన ధర్మాలు చేయడం చేయడం అనేది ఒక పుణ్య కార్యంగా పరిగణించబడుతుంది. ఎవరైతే తమ సామర్థ్యం మేరకు నిరుపేదలకు, నిస్సహాయులకు దానధర్మాలు చేస్తారో.. వారికి మరణానంతరం కూడా ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని గరుడ పురాణంలో వివరించబడింది. ఈ సందర్భంగా గరుడ పురాణం ప్రకారం, దానధర్మాల ప్రాముఖ్యత ఏమిటి, గరుడ పురాణం ప్రకారం ఎవరికి దానం చేయాలి.. దాన ధర్మాలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయనే ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

దానధర్మాలు చేయడం వల్ల పుణ్యఫలాలు పెరుగుతాయని, ఈ జన్మలోనే కాకుండా వచ్చే జన్మలోనూ మంచి ఫలాలు వస్తాయని నమ్ముతారు. గరుడ పురాణంలోని ఆచార కాండలో, నీతిసార అధ్యాయంలో, సంతోషకరమైన, సంపన్నమైన జీవితం కోసం ఏమి చేయాలనే వివరాలు ప్రస్తావించబడ్డాయి. అందులో ముఖ్యమైన విషయం దానధర్మాలు. వీటిని ఎవరైతే తమ జీవితంలో అలవర్చుకుంటారో వారికి ధనానికి అస్సలు లోటుండదని గరుడ పురాణంలో వివరించబడింది.

దానధర్మాల ప్రాముఖ్యత..

గరుడ పురాణం ప్రకారం, పేదవారు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకూడు. పేదవారిగా ఉన్నప్పుడు దానం చేయడం వల్ల మరింత పేదలుగా మారొచ్చు. కాబట్టి పేరు ప్రతిష్టల కోసం దానధర్మాలు చేయడం మానుకోండి. అయితే ఎవరు దానం చేయాలంటే.. ఒక వ్యక్తి తాను సంపాదించిన సొమ్ము లేదా ఆస్తిలో పదో వంతు అంటే పది శాతం వరకు దానం చేయాలని శాస్త్రాల్లో వివరించబడింది. ఎవరికైతే అవసరం ఉంటుందో వారికే దానం చేయాలి. అప్పుడే మీరు చేసిన దానానికి తగిన ఫలితాలు లభిస్తాయి.

డబ్బులు ఎక్కువగా ఉండే వారు..

ఎవరి దగ్గర అయితే ఎక్కువ డబ్బులు ఉంటాయో వారు కచ్చితంగా పేదలకు సహాయం చేయాలి. దీని వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఎల్లప్పుడూ మంచి మర్యాదల గురించి నేర్పించి, వారిని సంస్కారవంతులుగా తయారు చేయాలి. ఇలా చేయని వారి తల్లిదండ్రులకు సమాజంలో అవమానాలు ఎదురవుతాయి.

స్వప్రయోజనాల కోసం దోపీడీలు చేయకండి..

మీ స్వలాభం కోసం ఎవరికీ చెడు చేయకూడదు. ఎవరి దగ్గర దోపిడీ చేయడం వంటివి చేయకండి. ఒకవేళ ఇలా చేస్తే మీరు కఠినమైన శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే ఇతరులను మీ స్వప్రయోజనాల కోసం వాడుకున్నప్పుడు కూడా మీరు తాత్కాలికంగా సంతోషపడినప్పటికీ, దాని వల్ల మీకు తర్వాత కఠినమైన శిక్షలు అమలవుతాయి.

అన్యాయం, మోసం చేసే వ్యక్తులకు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకండి. అలాంటి వ్యక్తులకు ఎంత వీలైతే అంత దూరంగా ఉండాలి. అయితే ఎల్లప్పుడూ మంచి లేదా నీతి నిజాయితీగా ఉండే వ్యక్తులతో కలిసి ఉండాలి. వీరి వల్ల సమాజంలో మీకు గౌరవం, ప్రతిష్ట లభిస్తుంది.

# కలలో కైలాసనాథుడు కనిపిస్తే అదృష్టం కలిసొస్తుందా లేదా కష్టాలు పెరుగుతాయా?



మీకు వచ్చే కలల్లో అకస్మాత్తుగా శివ లింగాన్ని దర్శించుకున్నట్టు, శివ లింగానికి పూజ చేస్తున్నట్టు కనిపిస్తే.. ఆశ్చర్యకరమైన ఫలితాలొస్తాయి. అయితే కలలో శివ లింగం కనిపించినప్పుడు ఏం జరుగుతుంది.. దాని అర్థం ఏంటి.. శుభమా లేదా అశుభానికి సంకేతాలా.. ఇప్పుడే చూసెయ్యండి... మనలో ప్రతి ఒక్కరికీ నిద్రలోకి జారుకున్న వెంటనే కలలొస్తుంటాయి. కొందరికీ అద్భుతమైన కలలొస్తే.. మరికొందరికి పీడ కలలు వస్తుంటాయి. ఇలా వచ్చినప్పుడు నిద్ర మత్తులో నుంచి సడన్ లేస్తూ ఉంటాం. అలాంటివి నిజ జీవితంలో జరగకూడదని, దేవుడిని ప్రార్థిస్తు ఉంటారు చాలా మంది. అయితే స్వప్నశాస్త్రంలో మనకొచ్చే కలలు, వాటికి సంబంధించిన అర్థాలేంటో పూర్తిగా వివరించబడింది.

ఈ నేపథ్యంలో స్వప్నశాస్త్రం ప్రకారం, కలలో శివయ్యను చూడటం వల్ల మీ జీవితంలో పురోగతి లభిస్తుంది. అంతేకాదు మీ కోరికలు నెరవేరేందుకు శుభ సంకేతాలొస్తాయి. అంతేకాదు మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ సులభంగా తొలగిపోతాయి. అయితే కలలో ఎలాంటి శివ లింగాన్ని చూస్తే, ఎలాంటి ఫలితాలొస్తాయి.. కైలాసనాథుడు కలలో వివిధ రూపాలలో దర్శనమిస్తే.. వాటి అర్థాలేంటనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**శివ లింగానికి పూజ చేస్తున్నట్లు..**

స్వప్నశాస్త్రం ప్రకారం, మీకు వచ్చే కలల్లో ఈశ్వరుడి విగ్రహం లేదా శివ లింగాన్ని చూడటం వల్ల శుభప్రదమైన ఫలితాలొస్తాయి. శివయ్యను కలలో ఏ రూపంలో చూసినా మీ జీవితంలో అద్భుతమైన మార్పులొస్తాయని నమ్ముతారు. శివ లింగానికి జలాభిషేకం చేయడం లేదా కలలో శివుడిని పూజిస్తున్నట్లు కనిపిస్తే.. త్వరలో మీరు ఏదైనా ముఖ్యమైన పనుల్లో శుభ ఫలితాలను పొందుతారు.

**కలలో శివయ్య శరీరం కనిపిస్తే..**

మీకొచ్చే కలల్లో మహాదేవుని శరీరం కనిపిస్తే, అది చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. మీ వ్యక్తిగత జీవితంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పనులు జరగనున్నాయని నమ్ముతారు. అంతేకాదు మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధిస్తారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహం మీపై ఎల్లప్పుడూ ఉంటుంది.

**కలలో శివుడిని పూజ చేస్తున్నట్టు కనిపిస్తే..**

మీ కలలో శివ లింగాన్ని పూజించడాన్ని మీరు చూసినట్లయితే, మీ జీవితంలో అన్ని రకాల అడ్డంకులన్నీ తొలగిపోతాయని, త్వరలో మీకు మంచి రోజులు రాబోతున్నాయని అర్థం. అంతేకాదుమీ కోరికలన్నీ త్వరలో నెరవేరే అవకాశం ఉంది. కలలో శివ లింగానికి పాలాభిషేకం చేస్తున్నట్లు కనిపిస్తే.. మీకు శివయ్య అనుగ్రహం లభించిందని అర్థం.